రంగారెడ్డి I వికారాబాద్ I మేడ్చల్
వార్త

## రైతులకు అవగాహన కార్యక్రమం

**మేడ్చల్, మే 5. ప్రభాతవార్త:**
పంటసాగులో అధికారుల సూచన మేరకు మందులు వాడాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు తెలిపారు. ఆచార్య జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో సోమవారం మేడ్చల్ మండలంలోని డబిల్‌పూర్, శ్రీరంగవరం గ్రామాల్లో రైతు ముంగిట శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలోపాల్గొన్న శాస్త్రవేత్తలు రైతులకు అవగాహనకల్పిస్తూ పంటసాగులో పలు సూచనలుచేశారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులసూచనమేరకే పంటసాగులో మందులు వాడాలని తెలిపారు. క్రిమిసంహారకమందులు విచ్చలవిడిగా ఉపయోగించరాదని సూచించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ కె.శ్రీనివాస్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ సుధాంశు, అసోసియేట్ ప్రొఫెసర్ స్వామి, మానసారెడ్డి, రఘునాథ్ రావు, మండల వ్యవసాయ అధికారి అర్చన, విస్తీర్ణ అధికారులు సుమిత, తేజస్విని, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మండల, మున్సిపాల్టీ బిజెపి అధ్యక్షుల నియామకం

**-మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్ వెల్లడి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 5, ప్రభాతవార్త:**
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని కీసర, మూడుచింతలపల్లి మండలాలకు, దమ్మాయిగూడ మున్సిపాల్టీకి బిజెపి అధ్యక్షులను నియమించినట్లు మేడ్చల్ జిల్లా రూరల్ బిజెపి అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్ తెలిపారు. సోమవారం రెండు మండలాలకు, ఒక మున్సిపాల్టీకి బిజెపి అధ్యక్షులను ఆధికారికంగా ప్రకటించారు. కీసరమండల బిజెపి అధ్యక్షులుగా కోల బాల్‌రాజ్‌యాదవ్, మూడు చింతలపల్లి మండల బిజెపి అధ్యక్షులుగా తప్పెట్ల నరేందర్‌గౌడ్, దమ్మాయిగూడ మున్సిపాల్టీ బిజెపి అధ్యక్షులుగా తోట నరేశ్‌లు నియమితులైనట్లు జిల్లా అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్ తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఈమూడు ప్రాంతాల బిజెపి అధ్యక్షులను ప్రకటించటంతో జిల్లావ్యాప్తంగా పూర్తిస్థాయిలో పార్టీ అధ్యక్షుల నియామకం పూర్తి అయినట్లు బుద్ది శ్రీనివాస్ తెలియజేశారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ గౌతమ్**
**-ధర్మారంలో భూభారతి పైలట్ ప్రాజెక్ట్**


ధర్మారంలో రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్

**కీసర, మే 5, ప్రభాతవార్త:**
భూభారతి చట్టం ద్వారా భూసమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు అన్నారు. మేడ్చల్ జిల్లా కీసర మండలం ధర్మారంగ్రామంలో సోమవారం నిర్వహించిన రెవెన్యూసదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. రెవెన్యూ సదస్సు నిర్వహణకు చేసిన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా రైతులతో ఆయన ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూభారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. రైతుల అందించిన దరఖాస్తులను, సిబ్బంది పనితీరును పరిశీలన జరిపి అధికారులకు పలు సూచనలుచేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూసంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మాలో దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్‌డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. ధరణిలో పెండింగ్ ఉన్నవా, లేవా అని ముందుగా అడిగి తెలుసుకొని, ధరణిలో పెండింగ్‌లో ఉంటే ధరణిలో ఉన్న నంబర్ ఆ దరఖాస్తుపై వేసి ఆన్‌లైన్‌లోనే వాటిని పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తులను సమస్యల వారీగా విడివిడిగా బంచ్‌లుగా చేసుకోవాలన్నారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి అప్పటికప్పుడే పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఫైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులను కీసర మండల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం నర్సంపల్లిలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును కూడా పరిశీలించారు. ఈసదస్సులో లా ఆఫీసర్ చంద్రావతి, కీసర ఆర్‌డిఓ వెంకట ఉపేందర్‌రెడ్డి, తహసీల్దార్ అశోక్, రెవెన్యూసిబ్బంది, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన మాజీ ఎంపిటిసిలు


మంత్రి దుదిల్ల శ్రీధర్‌బాబుకు బొకే ఇచ్చి స్వాగతిస్తున్న నందిగామ ఎంపిటిసిలు

**నందిగామ, మే 5, ప్రభాతవార్త:**
నందిగామ మండలం కన్హా శాతివనంలో జరిగిన బయోచార్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, పరిశ్రమలు మరియు వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల మంత్రి డి.శ్రీధర్‌బాబును సోమవారం నందిగామ మాజీ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, దేపల్లె కుమార్‌గౌడ్‌లు కలిసి బొకే అందజేసి స్వాగతం పలికారు. మంత్రివెంట ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## కాలనీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎంపికి వినతి


ఎంపి ఈటల రాజేందర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

**ఘట్‌కేసర్ రూరల్, మే 5, ప్రభాతవార్త:**
పోచారం మున్సిపల్ పరిధిలోని శ్రీసాయిగణేశ్ ఎన్‌క్లేవ్ కాలనీలో పలు అభివృద్ధిపనులకు నిధులుకేటాయించి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానికులు ఎంపి ఈటల రాజేందర్‌ను కలిసి సోమవారం వినతిపత్రం అంద జేసినట్లు తెలిపారు. బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు నానావత్ సురేశ్‌నాయక్ ఆధ్వర్యంలో కాలనీవాసులు డ్రైనేజీ, సిసిరోడ్ల నిర్మాణం, పార్కుస్థలంలో కమ్యూనిటీ హాలు, ఓపెన్ జిమ్ కొరకు నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టాలని ఎంపికి ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ఎంపి మాట్లాడుతూ కాలనీవాసుల సమస్యలను పరిష్కరిస్తానని ఎంపి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎంపిని కలిసినవారిలో మున్సిపల్ బిజెపి అధ్య క్షుడు సురేశ్‌నాయక్, కాలనీవాసులు ప్రభాకర్‌రెడ్డి, ఆనంద్, మనోహర్‌రెడ్డి, సదానందం, రామాంజనేయులు, రాజేశం, గోపికృష్ణ, వంశీ తదితరులున్నారు.

## కొనసాగుతున్న పారిశ్రామికవాడ భూసేకరణ సర్వే..

**-భారీగా పోలీసు బందోబస్తు..పర్యవేక్షించిన ఎస్పీ నారాయణరెడ్డి..**


రెవెన్యూ అధికారులతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

**దుద్యాల్, మే 5, ప్రభాతవార్త:**
మండలంలో ప్రభుత్వం ఏర్పాటుచేయ తలపెట్టిన పారిశ్రామికవాడ కోసం భూసేకరణ సర్వే ప్రశాంతంగా కొనసాగుతుంది. మండలంలోని హకీంపేట్, లగచర్ల గ్రామాలకు చెందిన భూములు ఇచ్చేందుకు సమ్మతించిన రైతుల పొలాల్లో సోమవారం అధికారులు సర్వే చేపట్టారు. మొత్తం 9 సర్వే నెంబర్లలోని 85ఎకరాల్లో సర్వేయర్లచే భూసర్వే నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. రెవె న్యూ అధికారులు, సర్వేయర్లు, పోలీసులచే మూడుటీంలుగా ఏర్పడి సర్వేజరిపారు. మండుతున్న ఎండలకు అధికారులు చెట్లకింద కూర్చొని కాసేపు సేదతీరారు.

**-భారీగా పోలీసు బందోబస్తు..**
గతంలో జరిగిన పరిణామాల దృష్ట్యా పరిగి డివిజన్ పరిధిలోని వివిధ ఠాణాల న ుంచి వచ్చిన పోలీసులచే భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. పరిగి డిఎస్పి శ్రీనివాస్, కొడంగల్ సిఐ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పలుమండలాల ఎస్సైలు, ప్రత్యేక బలగాలు, ఎస్పీ, మహిళాపోలీసుల ు భారీగా మోహరించారు. కొంతమంది రైతులు దగ్గరుండి అధికారులచే తమపొలాల సర్వే నిర్వహిం చుకున్నారు.

**-పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ...**
మండలంలోని హకీంపేట్, లగచర్ల గ్రామాల్లో పట్టాభూముల సర్వే నిర్వహిస్తున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి సర్వే ప్రాంతానికి చేరుకున్నారు. తహసీల్దార్ కిషన్‌నాయక్, ఉప తహసీల్దార్ వీరేష్‌బాబుతోపాటు పోలీస్ సిబ్బందికి పలుసూచనలు చేశారు. సర్వే ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. అనంతరం నూతనంగా ఏర్పాటైన దుద్యాల్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి పలురికార్డుల ు పరిశీలించారు. ఇందులో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్(డిఐవోఎస్) శివ కుమార్, సర్వేయర్లు మహేష్, కిరణ్, మహేష్‌కుమార్, ఆర్ఐ నవీన్, ఎస్సైలు యాదగిరి, సత్యనారాయణ, రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టడుగు వర్గాలకు రాజ్యాధికారం రావాలి

**-మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ కెఎల్ఆర్**



పాదయాత్రలో పాల్గొన్న కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, తదితరులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:**
అట్టడుగు వర్గాలకు రాజ్యాధికారం రావాలని, భీమ్‌రావ్ కలలను సిఎం రేవంత్‌రెడ్డి నిజంచేశారని సికింద్రాబాద్‌జిల్లా పరిశీలకులు, మాజీ శాసనసభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. సికింద్రాబాద్ బిఎస్ఆర్ గార్డెన్‌లో జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గ సమీక్షాసమావేశం జరిగింది. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా సికింద్రాబాద్‌జిల్లా పరిశీలకులు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హాజరైయ్యారు. ఈసందర్భంగా పార్టీ పటిష్టత, బూత్‌స్థాయిలో క్యాడర్, ప్రభుత్వ సంక్షేమపథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే వివరాలను అడిగితెలుసుకున్నారు. సికింద్రాబాద్‌నియోజకవర్గంలో జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని పాదయాత్రచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... బిసిలకు 42శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధతచేసి దేశానికి తెలంగాణను ఆదర్శంగా సిఎం రేవంత్‌రెడ్డి నిలిపారని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో మరో పరిశీలకులు సిద్దేశ్వర్‌తోసహా జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులు సందర్శించిన జిల్లా కలెక్టర్


రైతులసమస్యలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

**ధారూరు, మే 5, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని బాచారం, అవుసుపల్లి, గ్రామాలలో జరుగుతున్న భూభారతి రెవె న్యూ సదస్సు ను జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ప్రజల నుండి వస్తున్న సమస్యల వివరాల ు అధికారులకు అడిగి తెలుసుకున్నారు. అధికారులు అంకితభావంతో పనిచేసి భూముల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఆయనతోపాటు అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, ఆర్టీవో వాసుచంద్ర, తహసీల్దార్ శ్రీనివాస్, సజీదాబేగం, డిప్యూటీ తహసీల్దార్ విజయేందర్, సీనియర్ అసిస్టెంట్ ప్రకాష్, రెవె న్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**-రెవెన్యూ సదస్సులో 22 దరఖాస్తులు..**
మండల పరిధిలోనీ బాచారం, అవుసుపల్లి గ్రామాలలో నిర్వహించిన భూభారతి రెవె న్యూ సదస్సులు మొత్తం 22 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ సాజిదా బేగం సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మంగళవారం అంపల్లి, కాచారం గ్రామాలలో రెవె న్యూ సదస్సులను నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

**-స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి**


మహదేవ్‌పూర్ గ్రామంలో దరఖాస్తు అందజేస్తున్న రైతులు

**కొందుర్గు, మే 5, ప్రభాతవార్త:**
రెవెన్యూ పరమైన సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ల్యాండ్ ప్రొటెక్షన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి రైతులను కోరారు. సోమవారం భూభారతి చట్టం 2025లో భాగంగా మండల పరిధిలోని రేగడి చిల్కమర్రి, మహదేవ్‌పూర్ గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములకు సంబంధించిన ఏ సమస్యలు ఉన్నా నిర్భయంగా లిఖితపూర్వకంగా ఈసదస్సుల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. అధికారులు పరిశీలించి సాధ్యమైన సమస్యలను రెవెన్యూ సదస్సులలో పరిష్కరిస్తానని అన్నారు. దరఖాస్తులు ఇస్తున్న తీరును ఆయన పరిశీలించారు. ఆర్డీవో ఎన్.ఆర్. సరిత సదస్సులో పాల్గొని సిబ్బందికి తగిప సూచనలు, సలహాలు అందజేశారు. రెవెన్యూ సదస్సులో భాగంగా మహదేవ్‌పూర్ గ్రామంలో పది దరఖాస్తులు, చిల్కమర్రి గ్రామంలో 26 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ కె.రమేష్ కుమార్ తెలిపారు. ఈసదస్సులో కొందుర్గు మండల తహసీల్దార్ కె.రమేష్‌కుమార్, జగదీశ్వర్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శివకుమార్, మహేందర్‌గౌడ్, సర్వేయర్ ఆంజనేయులు, రెవెన్యూ సిబ్బంది, వివిధ పార్టీనాయకులు పురుషోత్తంరెడ్డి, జితేందర్‌రెడ్డి, బాగాళ్ల నర్సింహ్మా, బొట్టు శ్రీను, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమం

**-జిల్లావ్యాప్తంగా 91 దరఖాస్తుల స్వీకరణ..డిఆర్ఓ**


ప్రజలనుంచి దరఖాస్తులు,ఫిర్యాదులను స్వీకరించిన డిఆర్ఓ హరిప్రియ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 5, ప్రభాతవార్త:**
మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. దీనిలో జిల్లావ్యాప్తంగా 91 దరఖాస్తులు, ఫిర్యాదులు, వినతులు అందినట్లు డిఆర్ఓ హరిప్రియ పేర్కొన్నారు. సోమవారం మేడ్చల్ కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్‌లోని తహసీల్దార్ రాజేశ్వర్‌రెడ్డితో కలిసి జిల్లా డిఆర్ఓ హరిప్రియ దరఖాస్తులను స్వీకరించారు. జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు కలెక్టరేట్‌కు విచ్చేసి దరఖాస్తులను, ఫిర్యాదులను, వినతులను అధికారులకు అందజేశారు. డిఆర్ఓ హరిప్రియ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వాటిని పరిశీలించి పరిష్కారానికి తగుచర్యలు తీసుకోవాలన్నారు. వాటిని పెండింగ్‌లో పెట్టకుండా ప్రాధాన్యత ఇచ్చి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారుల, కలెక్టరేట్ సంబంధిత తహసీల్దార్ రాజేశ్వర్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వభూమి ఆక్రమణలపై ఫిర్యాదు..**
జిల్లాలోని కీసర మండలం రాంపల్లిలోని ప్రభుత్వ భూమి సర్వేనెంబరు 618లో గల 20.26ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని, అది ఆక్రమణలకు గురవుతుందని బండరాళ్లతో బౌండరీలు వేస్తూ ఆక్రమించటానికి ప్రయత్నం జరుగుతుందని, రాంపల్లిదాయరవాసులు పలువురు కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో కలెక్టర్‌కు డిఆర్ఓకు ప్రజావాణిలో ఫిర్యాదుచేశారు. ఆప్రభుత్వభూమిని వ్యక్తిగతంగా ఉపయోగించుకోవటానికి ఓ ప్రైవేట్‌వ్యక్తి యత్నిస్తున్నట్లు కలెక్టర్‌కు రాంపల్లిదాయరవాసులు ఫిర్యాదు చేసి వెంటనే అతనిపై తగు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వభూమిని కాపాడాలని వారు డిఆర్ఓను కోరారు.

## కేంద్రం కులగణన చేపట్టడానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కారణం

**-పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి**

**పరిగి, మే 5, ప్రభాతవార్త:**
వికారాబాద్ జిల్లా, పరిగి పట్టణంలోని పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి సోమవారం తన నివాసంలో పత్రికాసమావేశాన్ని నిర్వహించి ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కులగణన చేపడతామని నిర్ణయం తీసుకోవడంపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున స్వాగతిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ ఏ అధ్యక్షులు పార్థసారథిపంతులు, మార్కెట్‌కమిటీ చైర్మన్ పరశురాంరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డపల్లి కృష్ణ, దోమమండలాధ్యక్షులు విజయకుమార్‌రెడ్డి, మాజీ ఎంపిపి సత్యనారాయణ, రాఘవేందర్‌రెడ్డి, మత్స్యకార జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, బంగ్లా యాదయ్యగౌడ్, మాజీకౌన్సిలర్ మల్లేష్, కుడుముల వెంకటేష్, శశిధర్‌రెడ్డి, పాలాది శ్రీనివాస్, మాధవరెడ్డి, ఆరిఫ్ పటేల్, నేపాల్‌రెడ్డి రవీందర్, పులిందర్ మహేష్, బాలు, లక్ష్మణ్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

## కొనుగోలుకేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి**
**-ధాన్యం కొనుగోలుకేంద్రాల ప్రారంభం**


కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభించిన మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి

**శామీర్‌పేట, మే 5, ప్రభాతవార్త:**
శామీర్‌పేట రైతు సేవాసహకారసంఘం ఆధ్వ ర్యంలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొను గోలుకేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి సూచించారు. సోమవారం శామీర్‌పేట రైతు సేవాసహకార సంఘం వద్ద, అదేవిధంగా అలియాబాద్ గ్రామంలోనూ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఆయన విచ్చేసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో డిసిఎంఎస్ వైస్‌చైర్మన్, శామీర్‌పేట సొసైటీ చైర్మన్ ఆర్.మధు కర్‌రెడ్డి, మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలు యాదవ్, శామీర్‌పేట సొసైటీ వైస్‌చైర్మన్ ఎం. ఐలయ్యయాదవ్, శామీర్‌పేట మండల మాజీ జడ్పి టిసి ఎం.అనితలాలయ్య, మండల మాజీ రైతుబంధు అధ్యక్షులు కె.కృష్ణారెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.మోహన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి పి.సతీష్ రెడ్డి, నాయకులు అనిల్‌రెడ్డి, వంగ వెంకట్‌రెడ్డి, టి.జగదీశ్‌గౌడ్, చాంద్‌పాష, డి.బాబు, ఎం.లాలయ్య, నవీన్, నర్సింహ్మారెడ్డి, పలువురు డైరెక్టర్లు వి. భూమిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గుర్క కుమార్, పలువురు డైరెక్టర్లు, నాయకులు, సొసైటీ సిఇఓ నర్సింలు, మాజీ ప్రజా ప్రతినిధులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో 80భూభారతి దరఖాస్తుల స్వీకరణ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 5, ప్రభాతవార్త:**
జిల్లాలో జరిగిన భూభారతి పైలట్ ప్రాజెక్టు రెవెన్యూ సదస్సుల్లో 80 దరఖాస్తులను రెవెన్యూ అధికారులు స్వీకరించారు. సోమవారం మేడ్చల్ జిల్లాలోని కీసర మండలం ధర్మారంలో 47 దరఖాస్తులు, నర్సంపల్లిలో 33 దరఖాస్తులు భూభారతి పైలట్ ప్రాజెక్టు ఆయా గ్రామాల్లో జరిగిన రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు దరఖాస్తులు చేసుకున్నట్లు రెవెన్యూ అధి కారులు పేర్కొన్నారు. దీనిలో జిల్లా కలెక్టర్ గౌతమ్, జిల్లా లా ఆఫీసర్ చంద్రావతి, కీసర ఆర్డీఓ ఉపేందర్‌రెడ్డి, ఎంఆర్ఓ అశోక్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి

**పెద్దేముల్, మే 5, ప్రభాతవార్త:**
టిప్పర్ ఢీకొని ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దేముల్ గ్రామానికి చెందిన బుర్ణపురి రవి (41) గత ఆరు నెలలుగా గ్రామానికిచెందిన బాలెసాబ్‌దగ్గర పశువుల కాపరిగా పనిచేస్తున్నాడు. ఈక్రమంలో సోమవారం ఉదయం 10గంటల సమయంలో ఎప్పటిమాదిరిగానే పశువులను తీసుకొని పెద్దచెరువు దగ్గర మేపడానికి వెళ్ళాడు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో రవి పానాదిదగ్గర నిలబడి ఉన్నాడు. అంతలోనే గ్రామానికిచెందిన ముఖ్రమ్‌ఖాన్‌కు చెందిన టిప్పర్ (నెం. టిఎస్084బి2158) రవిను ఢీకొట్టి అతడి కాళ్ళపై, తొడపై నుంచి వెళ్ళింది. దీంతో అతడికి తీవ్రగాయాలుకాగా అంబులెన్స్‌లో తాండూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రవి అప్పటికే మృతిచెందాడని వైద్యులు తెలిపారని అన్నారు. అజాగ్రత్తగా టిప్పర్‌ను నడిపి తన తమ్ముడు రవి మృతికి కారణమైన డ్రైవర్‌పై, టిప్పర్ యజమానిపై కేసునమోదు చేసి తమకు తగు న్యాయం చేసేవిధంగా చూడాలని మృతుడి అన్న బుర్ణపురి ఎల్లప్ప పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి తెలిపారు.

## మద్యం మత్తులో ఓ వలసకూలీ మృతి

**మొయినాబాద్, మే 5, ప్రభాతవార్త:**
జీవనోపాధి కోసం పొట్టపోసుకోవడానికి వచ్చిన వలస కూలీ మద్యం మత్తులో మృతిచెందిన సంఘటన మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది, మృతుడి సహోదరుడు అన్న మృతిపై ఫిర్యాదు చేశాడు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయనగరం జిల్లా కొత్తవలస మండలం, పచ్చిపెంట గ్రామానికి చెందిన కోట లక్ష్మణ్ తన అన్న వేణుగోపాల్ రావు(46) రెండునెలల క్రితం మొయినాబాద్ మున్సిపాలిటిలోని చిల్కూర్ లోని జెసిఆర్ పౌల్ట్రీఫామ్‌లో పనిచేయడానికి వచ్చారు, తేది 4.5.2025 ఉదయం 6గంటలకు ఫిర్యాదదారుడు పనికి వెళ్ళాడు కాని అతని సోదరుడు వేణుగోపాల్ తనతో రాలేదు, గదిలో పడుకున్నాడు. సాయంత్రం వేణుగోపాల్ తాగిన స్థితిలో గదికి వచ్చి గది బయట పడుకున్నాడు. తేది 5.5.2025 ఉదయం 3గంటలకు సబిలాల్ వేణుగోపాల్‌ను నిద్రలేపడానికి వెళ్ళినప్పుడు అతని ముఖంమీద రక్తం ఉండటం చూశాడు. వెంటనే ఫిర్యాదుదారుడు తన సోదరుడి వద్దకు వెళ్ళే సమయానికి అతని సోదరుడు ముక్కు, నోటినుండి రక్తస్రావం అవుతున్నది. మద్యంమత్తులో కిందపడి తన సోదరుడు చనిపోయి ఉండవచ్చని ఫిర్యాదుదారుడు పేర్కొన్నాడు. తన సోదరుడి మరణం గురించి తనకు ఎటువంటి సందేహంలేదని ఫిర్యాదుదారుడు చెప్పాడు. పైవిషయంలో పోలీస్‌వారు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వివేక్ నగర్ ఆంజనేయస్వామి దేవాలయం హుండీ ఆదాయం రూ.2లక్షల19వేల540

**చిక్కడపల్లి, మే 5 ప్రభాతవార్త:** వివేక్ నగర్ ఆంజనేయస్వామి దేవాలయంలో హుండీ లెక్కింపు సోమవారం జరిగింది. ఆలయం పునర్ నిర్మాణ కమిటీ చైర్మన్ సుధాకర్, ఈవో మాచర్ల దేవనాథం, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సురేఖ పర్యవేక్షణలో లెక్కించారు. ఏప్రిల్ నెల 30 రోజులకు గాను రూ.2లక్షల 19వేల540 ఆదాయం వచ్చింది. దేవాలయంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు బుగ్గా లక్ష్మీపతిశర్మ, కందాళ వెంక టాద్రి, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**-యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అరవింద్‌కుమార్ యాదవ్**



ప్రసంగిస్తున్న యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అరవింద్‌కుమార్ యాదవ్

**చిక్కడపల్లి, మే 5 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారందరు సద్వినియోగం చేసుకోవాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అరవింద్‌కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం గాంధీనగర్‌లోని ఆంధ్రాకేఫ్ వద్ద లక్ష్మీగణపతి దేవాలయం పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ మారిశెట్టి నర్సింగరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభకు అరవింద్‌కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు అభిషేక్ కెన్నడీ, శీలం సత్యనారాయణ, గుండు జగదీశ్, బాబ్జీ సురేశ్ యాదవ్, బాబురావు, భాస్కర్, హఫీజ్, గిరి, దినేష్, భాను తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాభ్యుదయమే ధ్యేయంగా పనిచేస్తోందని, అన్నివర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కార్యక్రమాలను రూపకల్పన చేశారన్నారు.

### ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో గాయని డా.ఇందిర




వరల్డ్ రికార్డ్‌ను నరేందర్‌గౌడ్, అంజనీకుమార్ తదితరుల చేతులమీదుగా అందుకుంటున్న గాయని ఇందిర

**నాంపల్లి, మే 5 ప్రభాతవార్త :** తెలుగు, హిందీ, తమిళం సినిమా పాటల 12 గంటల నిర్విరామ ఆలాపనతో సుదీర్ఘ సినీ గానలహరిలో ప్రఖ్యాత గాయని డా. ఎన్.ఇందిర పేరును ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్-2025లో నమోదు చేసినట్లు సంస్థ ఇంటర్నేషనల్ చీఫ్ కోఆర్డినేటర్ డా. బింగి నరేందర్‌గౌడ్ ప్రకటించారు. ఒక మహిళ స్వశక్తి సాధనతో సంగీతంలో అద్భుత పట్టు సాధించి విజయం పొందడం గొప్ప రికార్డ్ అని కొనియాడుతూ డా. ఎన్.ఇందిరను ఘనంగా సత్కరించి ధృపపత్రాన్ని అందజేసి ఎంతగానో అభినందించారు. ఈమేరకు అలియాడ్ ఆర్టిస్ట్ వేదికలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో మెడోడి, రొమాంటిక్ సింగర్, ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్ అధ్యక్షురాలు డా. ఎన్.ఇందిర మూడుభాషల ఆణిముత్యాల్లాంటి పాటలను సుమధురంగా ఆలపించి ఆహుతులను సినీసంగీతలోకంలో విహరింపజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిటీ సివిల్ కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ డా. పివిపి అంజనీకుమార్ కృషి పట్టుదల నిరంతర కృషి సాధనతో సాధించలేనిదేదీ ఉండదని, ఈ ప్రతిష్టాత్మక రికార్డును సొంతం చేసుకున్న ఇందిర అభినందిస్తూ మున్ముందు ఇలాంటి మరెన్నో రికార్డులను కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు.

## టెండర్లను ఎందుకు పిలవలేదని జిఎంను ప్రశ్నించిన కార్పొరేటర్

**నాచారం, మే 5 ప్రభాతవార్త :** నాచారం డివిజన్‌లో డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోసం నిధులు మంజూరై రెండు నెలలు గడుస్తున్నా టెండర్లను ఎందుకు పిలుస్తలేరని జలమండలి జీఎం సంతోష్‌న్‌ను కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ ప్రశ్నించి వినతిపత్రాన్ని అందజేశారు. ఎప్పల్ ఎమ్మెల్యే సహకారంతో జలమండలి ఎండి అశోక్ రెడ్డి ద్వార నాచారం డివిజన్‌లో డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోసం నిధులు కెటాయించేందుకు కృషి చేశారు. ఈ ఘటన జరిగి రెండు నెలలు గడుస్తున్నా సంభందిత జీఎం సంతోష్ ఎలాంటి టెండర్లను పిలువలేదు. దీంతో మరో సారి కార్పొరేటర్ జీఎంను కలిసి వినతిపత్రాన్ని అందజేసి త్వరిత గతిన సమస్యను పరిష్కరించాలని కోరారు.

## వేంకటేశ్వర స్వామి శత వార్షికోత్సవ వేడుకలకు హాజరైన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**మెట్టుగూడ, మే 5 ప్రభాతవార్త :**
మెట్టుగూడలోని శ్రీ ఉమా మహేశ్వర సహిత వేంకటేశ్వర స్వామిని శత వార్షికోత్సవ వేడుకలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అదేవిదంగా ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీకాళ బైవర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మంత్రిని పూర్ణ కుంభం, భాజాతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్‌మెన్ దార బోయిన శ్రీనివాస్ యాదవ్, కిషన్ ప్రసాద్, జె.ప్రకాష్, గోవర్ధన్ యాదవ్, రవి, బిజెపి జిల్లా అధ్యక్షులు భరత్ గౌడ్, దిశాకమిటి సభ్యురాలు శారదా మల్లేష్, యూ. మల్లేష్‌తో పాటు పలువురు నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రికి స్వాగతం పలికిన బిజెపి నేతలు



**అత్తాపూర్ మే 5,ప్రభాతవార్త :**
షాద్ నగర్ నియోజకవర్గంలోని కన్హ శాంతి వనానికి విచ్చేసిన కేంద్ర మంత్రి నితిన్ ఘట్కారి కి ఘనంగా స్వాగతం పలికారు.బిజెపి జిల్లా అధ్యక్షులు రాజభూపాల్ గౌడ్ ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ సాబాధ విజయ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి,ఆంజన్ కుమార్ షాదనగర్ బీజేపీ ఇంచార్జి అందె బాబయ్య,మెండే నగేష్, తదితరులు కేంద్రమంత్రికి స్వాగతం పలికి పుష్పగుచ్చాలు అందజేశారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచండి

**-ప్రజావాణిలో ఆమ్ ఆద్మీ పార్టీ నేతల వినతి**



అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆప్‌నేతలు విజయ, జావిద్, బాబూలాల్,సుధారాణి తదితరులు

**హైదరాబాద్, మే 5,ప్రభాతవార్త:**
వేసవి సెలవులు ముగిసే లోపు అన్ని ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు మరియు మౌలిక సదుపాయాలను మెరుగుపరచాని ఆమ్ ఆద్మీపార్టీ నేతలు ప్రజావాణిలో జిల్లా ఉన్నతాధికారులను కోరారు. ఇటీవల గ్రేటర్ హైదరాబాద్ లోని ప్రభుత్వ పాఠశాల స్థితిగతులను తెలుసుకునేందుకు ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ తమ క్షేత్రస్థాయి కార్యకర్తలు యువ నాయకులతో కలిసి నగరవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణ కార్యక్రమం చేపట్టింది. ఈ సర్వే ఆధారంగా ఈరోజు ఆమ్ ఆద్మీ పార్టీ సెంట్రల్ జోన్ కమిటీ నాయకులు హైదరాబాద్ కలెక్టర్ ఆఫీస్‌లో నిర్వహించిన ప్రజావాణిలో పాల్గొని తమాపర్టీ చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల సర్వే నివేదికను హైదరాబాద్ అడిషనల్ కలెక్టర్ డాక్టర్ జి. ముకుంద రెడ్డి గారికి అందజేశారు. ఫిలింనగర్ రౌండ్ టేబుల్ గవర్నమెంట్ హై స్కూల్, హిమాయత్ నగర్ గవర్నమెంట్ హై స్కూల్లో విరిగిపోయిన అపరిశుభ్రమైన మరుగుదొడ్ల వల్ల పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారని ఇది చాలా బాధాకరమని తెలిపారు. 1000 మందికి పైగా చదువుతున్న ఇలాంటి ఎన్నో బడులలో కేవలం ఒకరిద్దరు ఆయమ్మలు ఉండటం వలన మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచలేకపోతున్నారన్నారు. పాఠశాలలో చదువుతున్న పిల్లల సంఖ్య అనుగుణంగా ఆయమ్మలను నియమించుకునేందుకు స్కూల్ మెయిన్టెనెన్స్ ఫండ్‌ను పెంచి హెడ్మాస్టర్లకు అందజేయాలని కోరారు. వేసవి సెలవులు ముగిసి మళ్లీ తరగతులు జూన్ 12 మొదలయ్యేలోపు తాము ప్రస్తావిస్తున్న ఐదు డిమాండ్లను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ సెంట్రల్ జోనల్ సభ్యులు విజయ మల్లంగి, జావిద్ షరీఫ్, బాబూలాల్ పవర్, సుధారాణి, షాబాజ్, లేయాకత్, అజీం బెగ్ పాల్గొన్నారు.

## వాణిజ్య సముదాయాలతో కాలనీవాసుల పడుతున్న అవస్థలు తీర్చండి



జిహెచ్‌ఎంసి జోనల్ కమిషనర్‌కి వినతిపత్రం అందజేస్తున్న మాధవరం కాంతారావు

**కెపిహెచ్బి కాలనీ, మే 5 ప్రభాతవార్త:**
కెపిహెచ్బి కాలనీలోని రోడ్ నెంబర్ వన్ నుంచి జేఎన్టీయూ వరకు ఉన్న వాణిజ్య సముదాయాలు వల్ల కాలనీవాసుల ఇబ్బందులు గమనించి ముందుకు వచ్చిన స్వచ్ఛభారత్ అభియాన్ ఫౌండర్ చైర్మన్ మాధవరం కాంతారావుకు పలువురు కాలనీవాసులు సమస్యను వివరించారు. ఇక్కడి ట్రావెల్స్ రోడ్డులో అక్రమంగా వెలిసిన సముదాయాల వల్ల స్థానికుల రాకపోకలకు, పార్కింగ్‌కి ఇబ్బంది కలుగుతుందనీ, అంతేకాకుండా ఆ వాణిజ్య సముదాయాల్లో రద్దీని ఆసరాగా చేసుకొని మహిళలను పోకిరిలు వేధిస్తున్న పట్టించుకునే నాధుడు లేరని కాలనీవాసులు వాపోయారు. అత్యవసర సమయాల్లో గమ్యస్థానాలు చేరుకోలేక చాలా ఇబ్బంది పడుతున్న స్థానికుల ఇబ్బందులు తీర్చడంలో అధికారులు ముందుకు రావడం లేదన్నారు. ఈ సమస్యలన్నింటినీ గమనించి కూకట్పల్లి బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్‌కి సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ అభియాన్ సభ్యులు శ్రీకర్ రావు, వినోద్ గౌడ్, నర్వ పవన్, తోట రమేష్, సుధా రవి, రేవతి, గోపి, వెంకటరమణ, ఆకుల రాము, లహరి, భగవంత్ రెడ్డి, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు. సమస్యలన్నీ విని తగిన చర్యలు తీసుకుంటామని జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి హామి ఇచ్చారు. సమస్యలపై తగిన చర్యలు తీసుకొని యెడల కాలనీవాసులతో కలిసి ప్రజా ఉద్యమం చేపడతామనీ మాధవరం కాంతారావు హెచ్చరించారు.

## అక్రమ వలసదారులు భారత్ దేశాన్ని వీడాల్సిందే : ఎస్.మల్లారెడ్డి




నిరసన ప్రదర్శనలో పాల్గొన్న బిజెపి శ్రేణులు

**కెపిహెచ్బి కాలనీ, మే 5 ప్రభాతవార్త:**
పాకిస్థానీయులు, బంగ్లదేశీయులు, అక్రమ చొరబటలైన రోహ్యంగులను వెంటనే భారతదేశాన్ని వీడాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ కూకట్పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్‌రావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమానికి బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ జెండాలు, ఫ్లెక్సీలు, ప్లెకార్డులు పట్టుకొని ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ పహల్గమ్ ఘటన దురదృష్టకరమనీ, ఇది హిందూ సమాజంపై జరిగిన దమనకాండ అని వ్యాఖ్యానించారు.బాధ్యతగా వ్యవహరించాలని అనుమానాస్పద వ్యక్తుల ఎవరైనా ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డెపల్లి రాజేశ్వరరావు, నాయినేని సూర్యప్రకాష్ రావు, అర్కనపల్లి సూర్యారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి యంజల పద్మయ్య, మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచేర్ల మహేందర్, రాష్ట్ర, జిల్లా, అసెంబ్లీ, డివిజన్ స్థాయి బీజేపీ, బీజేవైయం నాయకులు, కార్యకర్తలు, మోర్చాల విభాగాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం : వనంపల్లి జైపాల్ రెడ్డి



**అత్తాపూర్ మే 5,ప్రభాతవార్త :**
మే20తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని రంగారెడ్డి జిల్లా( ఏఐటీయూసీ) మున్సిపల్ సంఘం యూనియన్ ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ కు వనంపల్లి జైపాల్ రెడ్డి సమ్మె నోటీస్ ఇచ్చారు.ఈ సందర్భంగా వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులు 102 సంవత్సరాల నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కార్మికుల హక్కులను రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలలో 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్లు తెచ్చి కార్మికుల హక్కులను కాల రాస్తున్నది కేంద్ర ప్రభుత్వం, కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలతో 47 కోట్ల మందికి నష్టం కలుగుతున్న సందర్భంలో భారతదేశంలో ఇప్పటికే 27 సార్లు సమ్మెలు చేసి 4 కోడ్లు అమలు కాకుండా ఆపడం జరిగింది. బిజెపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడంతో మళ్లీ 4కోడ్లు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అందులో భాగంగా దేశవ్యాప్తంగా మే 20న సార్వత్రిక సమ్మెను జయప్రదం చెయ్యాలన్నారు. కార్మికులందరూ మే 20 రోజు జరిగే ఒక రోజు దేశ వ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొనేందుకు సహకరించాలని డిప్యూటీ కమిషనర్ ని కోరడం జరిగింది. శాంతియుతంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు అవకాశం లేకుండా సమ్మె చేస్తామని ముందస్తు సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎఐటియుసి మండల కార్యదర్శి టి ఆనంద్, అధ్యక్షులు ఏ సాయిలు, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## ఓంనగర్‌లో బిఆర్ఎస్ నాయకులు పాదయాత్ర



**గోషామహల్,మే 5ప్రభాతవార్త:**
ప్రజా సమస్యలను పరిష్కరించేందుకుగాను తాను ఎల్లప్పుడు ముందు ఉంటానని గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మునుకుంట్ల ఆనంద్‌కుమార్‌గౌడ్ తెలిపారు.ఈమేరకు సోమవారం జాంబాగ్ డివిజన్ పరిధిలోని ఓంనగర్‌లో స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పాదయాత్ర చేసి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూహిందీనగర్ జలమండలి సెక్షన్ మేనేజర్ కులశేఖర్,జిహెచ్‌ఎంసి ఎఇ మహేందర్,విద్యుత్ ఎఇ శ్రీకాంత్‌లతోకలిసి పాదయాత్ర చేసినట్లు చెప్పారు.ఎండకాలంలో కలుషీత నీటి సరఫరాను అరికట్టే విధంగా చూడాలన్నారు.ఓంనగర్‌లోని డంపింగ్ యార్డు,కూలిపోయిన ట్రాన్స్‌ఫార్మార్ ప్రహారీ గోడ సరిచేసినూతన ట్రాన్స్‌ఫార్మార్ ఏర్పాటు చేయాలన్నారు. నూతనంగా మంచినీటి పైపులైన్ నిర్మాణ పనులకు అవసరమైన ప్రతిపాదనలు తయారు చేస్తే జలమండలి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లి మంచినీటిపైపులైన్ కొరకు నిధులను మంజూరు చేసే విధంగా కృషి చేస్తానన్నారు.ఓంనగర్ బస్తీవాసుల సమస్యలనుపరిష్కరించేందుకుగాను కృషి చేస్తానన్నారు.ఈ పాదయాత్రలో బిఆర్ఎస్ మహిళా నాయకురాలు ప్రియాగుప్త,మైనార్టీ విభాగం అధ్యక్షులు అహ్మద్,బిఆర్ఎస్ నాయకులు బొట్టు సూరి,గౌతమ్,బస్తీవాసులుద్వారపాక మధు,హరిబాబు,రాజ్‌కుమార్,బార్గవ్,స్వరూప్,నవీన్,నిఖిల్,ప్రమోద్,ప్రభుదాస్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఒప్పంద ఉద్యోగిపైన సమగ్ర విచారణ చేపట్టాలి : గలిబే విశాల్

**బేగంబజార్,మే 5 ప్రభాతవార్త:**
నిరుపేద బాధితుల అసమర్ధతను అసరాగా చేసుకుంటూ కాంట్రాక్ట్ ఉద్యోగి అన్ని తానై వ్యవహరిస్తూ రిజిస్ట్రార్లు,సబ్‌రిజిస్ట్రార్లు,అసిసెంట్ రిజిస్ట్రారుకు మాముళ్లకు అప్పగిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్న ఆ ఉద్యోగిపైన ఏసిబి విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని సురక్షణ,యోజన వెల్ఫేర్ సొసైటి వ్యవస్థాపక అధ్యక్షులు గలిబే విశాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈమేరకుఆయన గౌలిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు 8మంది రిజిస్ట్రార్లు మారినా ఒకేచోట 19 ఏళ్లుగా తిష్టవేసి లక్షలాది రూపాయలను ఆర్జిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగిపైచర్యలు తీసుకోవాలన్నారు.ప్రతిరోజు 30 నుంచి 40వేల వరకు అక్రమార్జనకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ముఖ్యంగా ఒక పర్మ్ రిజిస్ట్రేషన్ లేదా రెన్యువల్ అయిన కావాలంటే వారి వద్ద 5వేల నుంచి10వేల వరకు వసూలు చేస్తున్నట్లు తెలిపారు.డిఐజి స్థాయి అధికారి అండదండలు ఉన్నాయని విచ్చల విడిగా చేస్తున్నాడని కాంట్రాక్ట్ ఉద్యోగి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు గలిబె విశాల్ తెలిపారు.అతనిపైగతంలో కూడా అనేక ఫిర్యాదు వచ్చిన ఏమాత్రం పట్టించుకోవడంలేదన్నారు.8మంది సబ్ రిజిస్ట్రార్ మారిన ఏకంగా 19 ఏళ్ల పాటు ఒకే చోట కాంట్రాక్ట్ ఉద్యోగి విధులను నిర్వహిస్తున్నట్లు ఆరోపించారు.అతనిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని,లేదా ఎసిబి విచారణ చేయాలని కోరారు.

## సూపర్ ట్విన్స్ అంతర్జాతీయ చదరంగంలో అరుదైన ఘనత

**-చెస్‌లో సత్తాచాటుతున్న అమాయా, అనయ్ అగర్వాల్**



తల్లిదండ్రులు కోచ్‌తో అమాయా, అనయ్ అగర్వాల్

**హైదరాబాద్, మే 5,ప్రభాతవార్త:**
హైదరాబాద్‌కు చెందిన సూపర్ ట్విన్స్ అమాయా అగర్వాల్, అనయ్ అగర్వాల్ అంతర్జాతీయ చదరంగ రంగంలో సంచలన విజయాలు సాధించి నగరానికి గర్వకారణమయ్యారు. కేవలం 10 ఏళ్ల వయస్సులో అమాయా అగర్వాల్, రెండేళ్లలోనే ఉమెన్ క్యాండిడేట్ మాస్టర్ టైటిల్ సాధించి, 10 ఏళ్లలోపు బాలికల కేటగిరీలో ప్రపంచ నంబర్2 ర్యాంక్ కైవసం చేసుకుంది. అదే సమయంలో, ఆమె సోదరుడు అనయ్ అగర్వాల్ బోస్నియాలో జరిగిన ఎఫ్ఎం బెజిలీనా ఓపెన్ ర్యాపిడ్ టోర్నమెంట్లో విజేతగా నిలిచాడు. ఈ సందర్భంగా సోమాజిగూడలోని హైదరాబాద్ ప్రెస్ క్లబ్లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏకాగ్రా చెస్ అకాడమీ చీఫ్ కోచ్ డాక్టర్ సురేష్ చైతన్య మాట్లాడుతూ, అమాయా అగర్వాల్ బోస్నియాలో జరిగిన ఎఫ్ఎం బెజిలీనా ఓపెన్ చెస్ టోర్నమెంట్లో అద్భుత ప్రదర్శన కనబరిచి, ఫిడే రేటింగ్లో 2004 పాయింట్లు సాధించిందని తెలిపారు. ఏకాగ్రా చెస్ అకాడమీలో కేవలం రెండేళ్ల శిక్షణతో ఈ స్థాయి విజయం సాధించడం తమ అకాడమీకి ఎంతో గర్వకారణమని ఆయన అన్నారు. అదే విధంగా, అనయ్ అగర్వాల్ బుడాపెస్ట్, బోస్నియాలో జరిగిన అంతర్జాతీయ చదరంగ టోర్నమెంట్లలో 100కు పైగా రేటింగ్ పాయింట్లు సాధించి తన ర్యాంక్‌ను మెరుగుపరచుకున్నాడని వెల్లడించారు.సూపర్ ట్విన్స్ తల్లి పనాషా అగర్వాల్ మాట్లాడుతూ, హైదరాబాద్లోని ఇండస్ పబ్లిక్ స్కూల్లో నాలుగో తరగతి చదువుతున్న తమ ఇద్దరు పిల్లలు అత్యుత్తమ శిక్షణ అందించి, ఈ ఘనత సాధించేలా ప్రోత్సహించిన ఏకాగ్రా చెస్ అకాడమీ చీఫ్ కోచ్ డాక్టర్ సురేష్ చైతన్యకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## సామాజిక స్పృహకు నిదర్శనం కళాకుసుమాలు

**-కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారగ్రహీత డా. ఎన్.గోపి**



కళాకుసుమాలును ఆవిష్కరిస్తున్న గోపి, రాధాకుసుమ, కళావతి, ప్రసాద్, వెంకటరమణ తదితర అతిథులు

**రవీంద్రభారతి, మే 5 ప్రభాతవార్త :** ప్రతీ రచయిత సామాజిక స్పృహతో రచించే ప్రతీ కవిత, రచన జనంలోకి వెళుతుందని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు డా. ఎన్.గోపి అన్నారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో ఆనందలహరి సాంస్కృతిక సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో సంస్థ అధ్యక్షురాలు డా. రాధా కుసుమ సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్.గోపి గౌరవ అతిథులు డా. కె.ఎల్.వి.ప్రసాద్, చొక్కాపు వెంటకరమణ, హరిరమణ, లింగాల సంధ్యారాణి, మైమ్ కళాధర్, కళారత్న మల్లం రమేష్ తదితరులతో కలిసి ప్రముఖ రచయిత్రి కందగట్ల కళావతి రచించిన కళా కుసుమాలు కవితా సంపుటిని ఆవిష్కరించి, రచయిత్రిని ఎంతగానో అభినందించి పుస్తకం తొలిప్రతిని మైమ్ కళాధర్‌కు అందించి అంకితమిచ్చారు. కళావతి సామాజిక స్పృహ, స్వీయ అనుభవాన్ని జోడించి కళాకుసుమాలు పుస్తకాన్ని రచించారని కొనియాడారు. చివరిగా రచయిత్రి కళావతిని, ఆమె భర్త మైమ్ కళాధర్‌లను ఘనంగా సత్కరించారు. సభాకార్యక్రమానికి ముందు 20మంది కవులు, కవయిత్రులచే జరిగిన కవిసమ్మేళనం, మిమిక్రీ ప్రదర్శన ఆహుతులను ఆకట్టుకున్నాయి.

### ఉత్తమ లఘుచిత్ర దర్శకుడు నగరకళాకారుడు వసంత్

**- ప్రముఖ సినీదర్శకుడు మోహన్**



వసంత్‌కు ఉత్తమ లఘుచిత్ర దర్శకుడును ప్రదానం చేస్తున్న కె.మోహన్ తదితర అతిథులు

**రవీంద్రభారతి, మే 5 ప్రభాతవార్త :** ఉత్తమ లఘుచిత్రాల దర్శకుడుగా హైదరాబాద్ నగరానికి చెందిన కళాకారుడు రామడుగు వసంత్ ఎంపికయ్యారు. ప్రముఖ దర్శకుడు దర్శకరత్న దాసరి నారాయణరావు జయంతి వేడుకల్లో భాగంగా రవీంద్రభారతిలోని ప్రివ్యూ థియేటర్‌లో టాలీవుడ్ డైరెక్టర్స్ అసోసియేషన్, రెయిన్‌బో చిల్డ్రన్స్ ఫిలిమ్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో పోటీలు, ప్రదర్శనలు జరిగాయి. విభిన్నరీతిలో నిర్మించిన టెన్‌టైమ్స్ అనే లఘుచిత్రానికి దర్శకత్వం వహించిన రామడుగు వసంత్ ఉత్తమ దర్శకుడుగా ఎంపికయ్యారు. ప్రముఖ సినీదర్శకుడు కె.మోహన్ ఈ అవార్డును వసంత్‌కు అందజేసి ఘనంగా సత్కరించారు. దీనితోపాటు టెన్‌టైమ్స్ నిర్మాత పద్మావతి విజయలక్ష్మికి కూడా అవార్డు బహూకరించారు. ఉత్తమ దర్శకుడు వసంత్‌కు నటన, ఇంద్రజాలం, రచనలలో కూడా ఎంతో అనుభవం ఉంది. గతంలో పలు షార్ట్ ఫిలిమ్‌లకు కూడా దర్శకత్వం వహించి ప్రశంసలందుకున్నారు.

## షాదీముబారక్ చెక్కులు పంపిణీ



షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**ముషీరాబాద్, మే5, ప్రభాతవార్త:** షాదీ ముబారక్ చెక్కులను అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ లబ్ధిదారులకు అందచేశారు. సోమవారం అంబర్‌పేట్ తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన అంబర్‌పేట్ కార్పొరేటర్ విజయ కుమార్‌గౌడ్, నల్లకుంట కార్పొరేటర్ అమృతతో కలసి 42 మందికి చెక్కులు అందచేశారు.

### వరద నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం

**-బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**జీడిమెట్ల, మే 5, ప్రభాతవార్త**
125 గాజుల రామారం డివిజన్ "ఒక్షిత హిల్ వ్యూ" కాలనీలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సోమవారం అధికారులతో కలిసి పర్యటించి కాలనీలో నెలకొని ఉన్న భూగర్భ డ్రైనేజీ, వరదనీటి సమస్యను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో నెలకొని భూగర్భ డ్రైనేజీ, వరద నీటి సమస్యకు యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా శాశ్వతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎస్.ఈ.చెన్నారెడ్డి, ఈఈ కిష్టప్ప, వాటర్ వర్క్స్ అధికారులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, ఒక్షిత హిల్ వ్యూ సంక్షేమ సంఘం అధ్యక్షులు కృష్ణ, సురేందర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న రాజేంద్రనగర్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్

## 11న వృక్షదామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5కెరన్

**-ఫౌండర్ కళ్యాణి బెల్లంకొండ**



రన్‌బ్రోచర్ ఆవిష్కరిస్తున్న కళ్యాణి, చిన్నారులు దక్షిత, నిత్య, సంతోషి తదితరులు

**హైదరాబాద్, మే 5,ప్రభాతవార్త:**
మదర్స్‌డే ను పురస్కరించుకొని మే 11న వృక్షధామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5కె, 3కె, 2కె రన్ ను గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు ఫౌండర్ కళ్యాణి బెల్లంకొండ తెలిపారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అమెరికాలో ఈ ఫౌండేషన్ ను ఏర్పాటు చేశామని, భారత్‌లో రోజురోజుకు తరిగిపోతున్న వృక్ష సంపదను కాపాడడానికి, ప్రజల్లో పర్యావరణంలో వృక్షాల ఆవశ్యకతను తెలియజేయడానికి ఈ రన్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు, గ్రామాలలో నీటి వనరుల పెంపుకు దోహదపడే లక్ష చెట్లను జూన్, జూలై నెలల్లో పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాలల్లో చిన్నారుల పాత్ర చాలా గొప్పగా ఉండనున్నట్లు ఆమె పేర్కొన్నారు. గచ్చిబౌలిలో నిర్వహించే ఈ 4కెరన్ కార్యక్రమానికి మంత్రులు కొండా సురేఖ, సీతక్క, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మీలను ఆహ్వానించినట్లు ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో చిన్నారులు దక్షిత,నిత్య సంతోషి, ప్రణిత దేవరెడ్డి, మురళి చదలవాడ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ ఆచరణకు సాధ్యం కాని హామీలు ఇచ్చింది



సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

**సైఫాబాద్, మే 5 ప్రభాతవార్త:**
రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అచరణకు సాధ్యంకాని హామీలు ఇచ్చి ప్రజలను కాష్టాల పాలు చేసిందని తెలంగాణ రక్షణ సమితి (డెమోక్రటిక్) (టిఆర్ఎస్) విమర్శించింది. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని లేని పక్షంలో ఉద్యమం చేపడతామని టిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు నరాల సత్యనారాయణ హెచ్చరించారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళు, ఉచిత విద్యుత్, ఎక్స్‌ప్రెస్ బస్‌లలో ప్రయాణం, ఉద్యమకారులకు 250 గజాల స్థలం, జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు, స్వయం సహాయ సంఘాలకు ఒక కోటి వరకు వడ్డి లేని రుణాలు, రైతు రుణాలు, రైతులకు గిట్టుబాటు ధర తదితర మొత్తం 420 హామీలను ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి అమలు చేయకుండా మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 17 నెలలు గడుస్తున్నప్పటికి ఇచ్చిన హామీలను చేయడం లేదన్నారు. తక్షణమే హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో శంకర్‌గౌడ్, రాజు, సురేఖ, శ్యామల, నర్సింగ్, సంపత్, ఆనంద్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలకు మంచీనీరు, డ్రైనేజీ సమస్య లేకుండా చూడాలి



అధికారులతో సమీక్షా సమావేశం జరుపుతున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

**సైఫాబాద్, మే 5 ప్రభాతవార్త:** హిమాయత్‌నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మీరామన్‌గౌడ్ సోమవారం డివిజన్‌లోని పలు ప్రాంతాలలో ఉన్న మంచినీరు, డ్రైనేజీ సమస్యలపై సంబంధిత ఉన్నతాధికారులతో సోమవారం నాడిక్కడ సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామన్ గౌడ్, మహేష్, జగదీష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా నిషేదిత జాబితాలో చేర్చలేదు

**-గోపన్‌పల్లి భూములపై డిప్యూటీ కలెక్టర్ వివరణ**

**సైబరాబాద్ ప్రతినిధి, మే 5 ప్రభాతవార్త**
శేరిలింగంపల్లి మండలం గోపన్‌పల్లి గ్రామం 127 నుంచి 173 వరకు ఉన్న సర్వేనెంబర్లు, 263 నుంచి 286 వరకు గల సర్వేనెంబర్లలోని భూమిని ప్రస్తుత భూభారతి వెబ్‌సైట్‌లో నిషేదిత భూమిగా కొత్తగా చేర్చారంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని, ఇది గత 20 సంవత్సరాలుగా ఉన్నదేనని శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టరు వెంకారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 2005వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం పైసర్వే నెంబర్లలో ఉన్న భూమిని భూసేకరణ చట్టం సెక్షన్4(1) ద్వారా ఐటి పార్కు స్థాపనకొరకు యోచించిందన్నారు. ఇందులో భాగంగానే నోటిఫికేషన్ నెంబర్లు జి1/6979/2004, జి1/6980/2004, జి1/6981/2004, జి1/6982/2004, జి1/6983/2004, జి1/6984/2004, జి1/6985/2004, జి1/6986/2004, జి1/6987/2004 విడుదల చేయడం ద్వారా నిషేదిత భూమిగా పేర్కొన్నదని వివరణ ఇచ్చారు. తాజాగా కొన్ని ప్రసార సాధనాల్లో వస్తున్నట్లుగా ప్రస్తుతం ఎటువంటి కొత్త సర్వేనెంబర్లను తాము నిషేదిత భూమి లిస్టులో చేర్చలేదని, అప్పటి సర్వేనెంబర్లనే కొనసాగించామన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న పేయింటర్ అసోషియేషన్

**ఆమనగల్లు,మే5, ప్రభాతవార్త:** అనారోగ్యాల బారిన పడి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఇద్దరు పేయింటర్ కార్మికులకు ఆమనగల్లు పేయింటర్ అసోషియేషన్ అండగా నిలిచింది. పట్టణానికి చెందిన మహ్మద్‌మస్తాన్,దస్తగిరిలు పేయింటర్ వృత్తితో ఉపాధి పొందుతున్నారు. వీరు అనారోగ్యంకు గురై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. దీంతో ఉపాధికి దూరమయిన వీరికి ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. విషయంతెలుసుకున్నఆమనగల్లు పేయింటర్ అసోషియేషన్ ప్రతినిధులు రూ. 20వేలు అందజేసి అండగా నిలిచారు. అసోషియేషన్ అధ్యక్షుడు వస్పుల మహేశ్, ఉపాధ్యక్షుడు గత్తరి మహేశ్, ఇతర సభ్యులతో కలిసిసోమవారం బాధితుల ఇంటికి వెళ్లి మస్తాన్, దస్తగిరిలను పరామర్శించి నగదును అందజేశారు. ఈసందర్భంగా అసోషియేషన్ సభ్యులు పాతకోట వెంకటేశ్, మహ్మద్ సయ్యద్, దావ నందు, తోట జంగయ్య తదితరులు ఉన్నారు.

## నేడు రాజీవ్ యువవికాస్ ఇంటర్వ్యూలు

**నవాబుపేట,మే5,ప్రభాతవార్త:** ప్రభుత్వం నిరుద్యోగుల కోసం అమలు చేస్తున్న రాజీవ్ యువవికాస్ పథకానికి సంబంధించిన ఇంటర్వ్యూలను నేడు మండల పరిధిలోని ఎల్లకొండ కెనరా బ్యాంకు వద్ద నిర్వహించనున్నట్లు ఎంపిడివో అనురాధ తెలిపారు. లబ్ధిదారులు, గ్రామ కార్యదర్శులు హాజరుకావాలని ఆమె సూచించారు. లబ్ధిదారులు ఆధార్ కార్డులు, బ్యాంకు ఖాత బుక్, ఆదాయం, కులధృవీకరణ పత్రాలు, రేషన్ కార్డులతో ఉదయం11 గంటలకు హాజరు కావాలని ఆమె చెప్పారు.

## సిఆర్‌డిఓకి బదిలీ అయిన యాచారం ఎంపిడిఓ



బదిలీఅయి వెళ్తున్న ఎంపిడిఓ తో గ్రామపంచాయతీ కార్యదర్శులు

**యాచారం,మే5, ప్రభాతవార్త :** 18 నెలలు విధులు పూర్తి చేసుకొని యాచారం ఎంపీడీవో జి నరేందర్ రెడ్డి సోమవారం యాచారం మండలం నుండి బదిలీపై వెళ్లి కమిషనర్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ విభాగంలో బాధ్యతలు చేపట్టారు. గడచిన కాలంలో ఆయన యాచారం మండలానికి నియమ నిబంధనలతో విధులు నిర్వహించి మాల్ గ్రామానికి ఆయన చొరవతో ఉత్తమ జాతీయ అవార్డు సాధించి కోటి రూపాయలు నిధులు మంజూరుకు కృషి చేశారు. ఐదు సంవత్సరాల కాలం ఉన్న పదవిని సంవత్సరం నరకే పూర్తి చేసుకొని వెళ్లిపోవడం స్థానికులు ఎంతో ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో చురుకైన పాత్ర పోషిస్తూ సమిష్టికి పునాదులు వేసి అందరితో బాధ్యతగా ఉంటూ అభివృద్ధి కోసం ఆయన కృషిచేసేవారిని స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు కొనియాడుతున్నారు.

## బ్రూక్‌బాండ్‌కాలనీలో సిసి రోడ్డు పనుల పరిశీలన..



రోడ్డు పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పావనియాదవ్

**ఘట్‌కేసర్, మే 5, ప్రభాతవార్త:** సిమెంట్‌రోడ్ల నిర్మాణంలో నాణ్యత, ప్రమాణాలు పాటించాలని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 6వ వార్డులోని బ్రూక్‌బాండ్‌కాలనీలోజరుగుతున్న సిమెంట్‌రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ఆమె పరిశీలించారు. కాలనీలో రోడ్లు సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతుండటంతో మున్సిపల్ నుంచి గతంలో రూ.10 లక్షలు మంజూరు చేయగా అధికారులు సిసి రోడ్డు పనులు చేపట్టారని తెలిపారు. సిసి రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించి మెరుగైన రోడ్డు వేయాలని ఆమె కాంట్రాక్టర్‌కు సూచించారు. మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డుల్లో భూగర్భడ్రైనేజీ, సిసి రోడ్డు పనులు చురుకుగా జరుగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. మాజీకౌన్సిలర్ నస్రీన్‌సుల్తానా, నాయకులు ఎండి.సిరాజుద్దీన్, నాగేశ్ పాల్గొన్నారు.

## సౌత్‌జోన్ పోటీలకు ఆరుగురు ఎంపిక



సౌత్‌జోన్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

**ఘట్‌కేసర్,మే5, ప్రభాతవార్త:** టిఎస్‌డబ్ల్యుఆర్‌ఈఐఎస్ ఆర్‌డిసి హ్యాండ్‌బాల్ అకాడమీ నుంచి సౌత్‌జోన్ పోటీలకు ఆరుగురు క్రీడాకారులు ఎంపిక అయ్యారని కోచ్ పద్మినిగుప్తా తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అంకుశాపూర్ ప్రిన్స్‌టన్ కళాశాలలో ఉన్న టిఎస్‌డబ్ల్యుఆర్‌ఈఐఎస్ ఆర్‌డిసి హ్యాండ్‌బాల్‌అకాడమీ నుంచి ఎం.త్రివేణి-వరంగల్ వెస్ట్, ఈశ్వర్య-వరంగల్ వెస్ట్,బి.కల్పన-సంగారెడ్డి,బి.జ్యోతి-ఇబ్రహీంపట్నం, బి.మీనాక్షి- కొత్తగూడెం, బి.నందిని-కొత్తగూడెంలు ఎంపిక అయ్యారని తెలిపారు. తమిళనాడులోని తిరువన్నామలైలోని అరణిలో ఈనెల9నుంచి 12 వరకు జరుగనున్న 40వ హెచ్‌ఎఫ్‌ఐ సౌత్‌జోన్ పురుషుల, మహిళల హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలలో ప్రాతినిధ్యం వహించనున్నారని తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర కృషితోనే క్రీడాకారులు అద్భుత ఆటతీరుతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని పేర్కొన్నారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్‌స్నేహలత, డాక్టర్‌రామలక్ష్మణ్, శేషులు ఆరుగురు విద్యార్థినులకు అభినందించారు.

# రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దు

### చివరి గింజ వరకు వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

**నాగర్ కర్నూల్ ఎంపి డాక్టర్ మల్లు రవి.**



**కడ్తాల్, మే 5, ప్రభాత వార్త :** రైతులెవరు అధైర్యపడవద్దని చివరి గింజ వరకు వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని మధ్య దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి అన్నారు. సోమవారం కడ్తాల్ మండల కేంద్రంలోని ముద్విన్, కడ్తాల గ్రామాల్లో వరి కొనుగోలు కౌంటర్లను ఎంపీ మల్లు రవి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీతా నరసింహ, అధికారులు నాయకులతో కలిసి వరి ధాన్యం కొనుగోలు కౌంటర్లను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రైతులకు ప్రతిరోజు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉంటాయని రైతులెవరు ఆందోళన చెందవద్దని అన్నారు. రైతన్నలకు మద్దతు ధర ఇచ్చేందుకే సింగల్ విండోల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. సోమవారం ఆమనగల్ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో కడ్తాల్ మండలంలోని ముద్విన్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని గుర్తు చేశారు. ధాన్యంతూకం వేసిన అనంతరం డబ్బులు రైతుల ఖాతాలో జమ చేస్తున్నామని తెలిపారు.

రైతులు అరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాన్ని అమ్ముకోవాలని కోరారు.

పకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకుంటామని.. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అబద్ధపు మాటలను రైతులు నమ్మవద్దని మల్లు రవి సూచించారు. వరి ధాన్యం క్వింటాలుకు మద్దతు ధర రూ, 2320, గా ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. సన్నరకం వరిధాన్యం క్వింటాలుకు రైతులకు ప్రోత్సాహకంగా రూ. 500 బోనస్ ఇవ్వనుందని ఇప్పటికీ రైతుల ఖాతాలో బోనస్ జమ చేయడం జరుగుతుందన్నారు.

రైతులకు మద్దతు ధర కల్పనకే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందనిరైతులుదర్జాగా వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు వెళ్లి అమ్ముకోవచ్చని సూచించారు.

మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుడురు భాస్కర్ రెడ్డి, సింగల్ విండో వైస్ చైర్మన్ సత్యం, వ్యవసాయ అధికారులు, సింగిల్ విండో డైరెక్టర్లు,నాయకులు పరమేష్, బిచ్చ నాయక్, బిక్య నాయక్, జోగు వీరయ్య, వెంకటేశ్, లయక్ అలీ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు చేయండి

**దోమ,మే 5 ప్రభాతవార్త :**మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో 2025-26విద్యాసంవత్సరంలో నూతనంగా 6వ తరగతిలో 40 సీట్లు,ఇంటర్ ఫస్ట్ఇయర్‌లోసిఇసి గ్రూపులో40 సీట్లు, ఎంపిహెచ్‌డబ్ల్యులో 40 సీట్లు,ఖాళీలు ఉన్నట్లు మండల విద్యాదికారి వెంకట్ తెలిపారు.ఈ తరగతులలో విద్యార్థులనుభర్తీచేయుటకు మండలంలోని ఆసక్తి గల బడుగు,బలహీన వర్గాల బాలికలు,తల్లిదండ్రులు లేని బాలికలు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.దీనికి విద్యార్థులు ఆధార్ కార్డు జిరాక్స్,2 ఫోటోలు,10వ తరగతి మెమో జిరాక్స్,కుల దృవీకరణ సర్టిఫికెట్ జిరాక్స్,మొదలగు సర్టిఫికెట్లతో పాఠశాలలో సందర్శించి ప్రవేశం పొందాలని తెలిపారు.

## జనగణనతో పాటు కులగణన చేయడం సంతోషకరం

**దోమ.మే5ప్రభాతవార్త:** జనగణతోపాటుకులగణన చేయడం చారిత్రాత్మకం అనిదోమ మండల బీసిసంక్షేమ సంఘం అధ్యక్షుడు మేకల గోవర్ధన్ ముదిరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూదేశ వ్యాప్తంగా జనగణనలో భాగంగా కులగణన చేపట్టాలని ప్రధాని మోదీ తీసుకున్న నిర్ణయంచరిత్రలో నిలుస్తుందని అన్నారు.బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని, గతంలోపరిపాలించిన పాలకులు అదికారంలో ఉన్న 60 సంవత్సరాల్లో ఒక్కసారి కూడ కులగణన చేయలేదని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేతప్పులతడకగాఉందని మరోసారి దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతోపాటు కులగణన కూడా చేపట్టా లన్నది ప్రదానమంత్రి నరేంద్రమోడి నిర్ణయం అని అన్నారు.ఏప్రిల్ 30వ తేదిచరిత్ర పుటల్లో లిఖించ దగిన రోజుగానిలవబోతోందనిఇట్టి సాహసోపేతమైనని ర్ణయం నుదే శప్రజలుఅందరు ముక్తంఠంతో సంతోషిస్తు న్నారని పేర్కొన్నారు. ఈకులగణన ద్వారా రాజకీయ సామాజికవిద్యా ఉద్యోగాల పరంగా ఓబిసిలకు అవకాశాలు మరింత పెరుగాతాయని అన్నారు. భారతదేశ ప్రజలఅభివృద్ధి కొరకు ప్రపంచ దేశాల్లో గుర్తింపు కోసం శ్రమిస్తున్న విశ్వగురువుగా మోడి అని తెలిపారు.

## పెద్దమ్మ తల్లి వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**మెదక్ అర్బన్, మే 5, ప్రభాతవార్త:** మెదక్ మండలం రాజ్‌పల్లి గ్రామం లో జరిగిన పెద్దమ్మ తల్లి వార్షికోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డిని గ్రామస్తులు ఘనంగా శాలువాతో సత్కరిం చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ అమ్మవారి దయతో అందరూ పాడి, పంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతన్నలను ఆదుకుంటాం : ఎమ్మెల్యే

**మెదక్ అర్బన్, మే 5, ప్రభాతవార్త:** అకాలవర్షంతో నష్టపోయిన రైతన్న లను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని సోమవారం ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అకాల వర్షం, ఈదురు గాలులతో పంట నష్టపోయిన రైతులను పంట నష్టపరిహారంతోపాటు అన్ని విధాలుగా ఆదుకునేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని ఆయన అన్నారు. తడిసిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుం దని, ఏ ఒక్క రైతు కూడా ఆందోళనచెందాల్సి న అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుప్రభుత్వంఅని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినాప్రభుత్వం ఆదుకుంటుందని తెలియజేశారు.కాకుండా ప్రభుత్వం నుండి రైతులకు రావాల్సి న నష్టపరి హారం ఇప్పించడంలో ప్రభుత్వంతో మాట్లాడి నష్టపరిహారం అందాల్సి న ప్రతి రైతుకు ఇప్పించేందుకు చొరవ తీసుకుంటానని స్పష్టం చేశారు.

## రైతులకు విద్యుత్ సరఫరా

**వార్తకు స్పందన**



**పరిగి /పూడూరు మే5 ప్రభాతవార్త :** విద్యుత్ సరఫరా లేక ఇబ్బందులు పడుతున్న రైతులుఅన్న శీర్షికనసోమవారంవార్త దినపత్రికలో ప్రచురితమైనవార్తకు,సంబంధిత శాఖ స్పందించారు. .పూడూరు మండల పరిధిలోని మేడికొండ గ్రామానికి చెందిన వ్యవసాయ పొలాలకు సరఫరా అయ్యే విద్యుత్ వైర్లు, గాలివానకు తెగిపడడంతో గత ఐదు రోజులుగా విద్యుత్ సరఫరా కాలేదు..దీంతో రైతుల విన్నపం మేరకు పూడూరు మండల విద్యుత్ శాఖ ఏఈ రాజు నాయక్ ఆధ్వర్యంలో సిబ్బంది, విద్యుత్తు వైర్ల కనెక్షన్లకు మరమ్మత్తులు చేసి రైతుల పొలాలకు విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు చేపట్టారు

## రహదారి విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**అమీన్‌పూర్, మే 5 ప్రభాతవార్త :** అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని వాణినగర్, లాలాబావి, పెద్దచెరువు మీదుగా బంధంకొమ్మువరకు చేపడుతున్న రహదారి విస్తరణ పనులను త్వరగా పూర్తిచేసేందుకు కృషి చేస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులు, మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి రహదారి పనులను పరి శీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా రూ.23 కోట్లతో రహదారి విస్తరణ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. బంధంకొమ్ము పరిధిలో విద్యుత్ స్తంబాల తరలింపు, నూతన లైన్ల ఏర్పాటు కోసం గతంలో 4 కోట్ల 70 లక్షల రూపాయలను కేటాయిం చడం జరిగిందని తెలిపారు.విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పనుల తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఇప్పటికే వాణి నగర్ నుండి పెద్దచెరువు వరకు రహదారి విస్తరణ పనులు పూర్తయ్యాయని తెలి పారు. త్వరలో మిగిలిన పనులను సైతం పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, ఎమ్మార్వో వెంకటస్వామి, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, విద్యుత్ శాఖడీఈభాస్కర్‌రావు, మున్సిపల్ ఇంజనీరింగ్ డీఈ వెంకటరమణ, మాజీ కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

# మార్కెట్‌యార్డులో రైతులకు భోజన వసతి

### చైర్మన్ ఔదార్యం....



రైతులకు అన్నం వడ్డిస్తున్న ప్రారంభిస్తున్న చైర్మన్ యాట గీత నర్సింహ్మ

**ఆమనగల్లు, మే5, ప్రభాతవార్త:** ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతనర్సింహ్మ తమ ఔధార్యాన్ని ప్రదర్శించారు. ధాన్యం విక్రయించడానికి మార్కెట్‌యార్డుకు వస్తున్న రైతులు మధ్యాహ్నం ఆకలితో అలమటించకుండా ఉండేందుకు సొంత నిధులతో ఉచిత భోజన వసతిని ఏర్పాటు చేశారు. సోమవారం భర్త బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మ, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, కమిటీ సభ్యుల సమక్షంలో మధ్యాహ్నం భోజనం వడ్డించి భోజన వసతి కేంద్రాన్ని ప్రారంభించారు. మార్కెట్‌యార్డుకు ధాన్యం తీసుకువస్తున్న రైతులు మధ్యాహ్నం ఆకలి బారిన పడుతున్న విషయాన్ని గుర్తించారు. దీంతో చలించిన చైర్మన్ తన సొంత నిధులతో అన్నదాతలకు ఆకలి తీర్చాలని నిశ్చయించుకుని వెంటనే కార్యరూపంలోకి తీసుకున్నారు. ఈసంధర్భంగా మధ్యాహ్న భోజనం కొరకు ఏర్పాట్లు చేసి రైతులకు, కూలీలకు ఆహారం అందించారు. ఈసంధర్భంగా చైర్మన్ యాట గీతనర్సింహ్మ మాట్లాడుతూ రైతన్నల సంక్షేమాభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందన్నారు. అన్నం పెట్టే రైతన్నలకు వెన్నుదన్నుగా నిలబడడం అందరి బాధ్యతగా ఆమె అభివర్ణించారు. కాగా ఆమనగల్లు మార్కెట్‌యార్డులో భోజన వసతి ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని చెప్పారు. అన్నం పెట్టే అన్నదాత ఆకలి తీర్చడం గొప్ప వరంలా భావిస్తున్నట్లు యాట గీతనర్సింహ్మ తెలిపారు. ఆహారంతోపాటు నీటి వసతి, విశ్రాంతి సౌకర్యాలు కూడా కల్పించినట్లు ఆమె వివరించారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. రైతుల పట్ల మానవత్వ దృక్పథాన్ని ప్రదర్శించిన చైర్మన్ యాటగీతనర్సింహ్మ ను పలువురులు ప్రత్యేకంగా అభినిందించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వస్పుల శ్రీశైలం, అంజయ్య, మండల పార్టీ అధ్యక్షుడు తెల్లమళ్ళ జగన్, గుర్రం కేశవులు, ఎగిరిశెట్టి సత్యం, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణనాయక్, నాజర్, శ్రీనునాయక్, ఖాదర్‌ఖాద్రి, రైతులు, కూలీలు ఉన్నారు.

# ఘనంగా బీరప్ప కామరాతిదేవి కళ్యాణోత్సవం



బీరప్ప కామరాతిదేవి కళ్యాణమహోత్సవంలో పాల్గొన్న సత్యనారాయణ

**కొత్తూర్, మార్చి 5, ప్రభాతవార్త :** విశేషంగా సాగిన బీరప్ప కామరతి కళ్యాణం భక్తుల సమూహం. గొల్ల కురుమల ఐక్యతకు ప్రతీకగా బీరప్ప కళ్యాణం ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎమ్మె సత్యనారాయణ కొత్తూర్ మండలం ఎస్.బిపల్లి గ్రామంలో బీరప్ప కామారతి కళ్యాణం సోమవారం కన్నులపండువగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు ఎమ్మె సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా ప్రభుత్వ విప్‌బీర్లఐలయ్య, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్సీ క్యామమల్లేష్ తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.కురుమల సమాజం ఐక్యతతో అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. ముఖ్యంగా గొల్లకురుమలు తమ పిల్లలకు విద్యాభ్యాసం అందించాల్సి న అవసరం ఉందని, దీనివల్ల సమాజాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలంటే సంఘ ఐక్యత ఎంతో అవసరమన్నారు.

ఈ కళ్యాణోత్సవానికి మండలంతో పాటు సమీప నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు, కురుమల సమాజం సభ్యులు హాజరయ్యారు. బీరప్ప స్వామి కళ్యాణం భక్తిశ్రద్ధలతో జరుపు కోవడంవిశేష ఆకర్షణగా నిలిచింది. మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్,మాజీ జిల్లా చైర్మెన్ అనితారెడ్డి, కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గె మల్లేశ్, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, మాజీ జడ్పీటీసీ శ్రీలత, గ్రామస్తులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ కేంద్రాన్ని ప్రారంభించిన ఎపిఎం



ఎదిర గ్రామంలో కుట్టు మిషన్ కేంద్రంలో అధికారులు

**జిల్లెడుచౌదరిగూడ,మే,5,ప్రభాతవార్త:** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఎదిర క్లస్టర్‌లో కుట్టు మిషన్ కేంద్రాన్ని ఏపిఎం నర్సింహా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్లస్టర్‌లో గల 10 ప్రభుత్వ పాఠశాలలో గల 464మంది విద్యార్థులకు యూనిఫామ్‌లను కుట్టనున్నట్లు ఆయన పెర్కొన్నారు. టైలర్లు సకాలంలో యూనిఫామ్‌లు కుట్టి ఇవ్వాలని ఆయన తెలిపారు. మాజి సర్పంచ్ రాపోలు బాల్‌రాజు, సిసి స్వర్ణలత, సుమలత, రవి, నరేందర్, ఉమా ఉన్నారు.

## వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

**మండల విద్యాధికారి చంద్రప్ప**



**కోట్‌పల్లి,మే5,ప్రభాతవార్త:** వేసవి శిబిరాలను విద్యార్థు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి చంద్రప్ప అన్నారు. సోమవారం నాడు కోట్‌పల్లి,, మోత్కుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో సమ్మర్‌క్యాంపుకార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, పాఠశాలల్లో సమ్మర్ క్లాసులకు విద్యార్థులు ఆరోవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు ఉదయం 8, గంటల నుండి 11, గంటలకు నిర్వహించడంజరుగుతుందన్నారు.క్యాంపుకుఅందుబాటులో ఉన్న విద్యార్థులు హాజరు కావలన్నారు. క్యాంపుకు హాజరు అయ్యే విద్యార్థులకు అల్పాహారం, స్నాక్స్, ఇవ్వడం జరుగుతుందన్నారు. సమ్మర్ క్యాంపులో ఫిజికల్‌గా గెమ్స్, స్పోర్ట్సు, కరాటే, డాన్సు, సాంగ్స్, ముజిక్, స్టోరీ టెలింగ్, స్కిట్స్, స్పోకెన్ ఇంగ్లిష్, బెసిక్ కంప్యూటర్ స్కిల్స్, స్టోరీ రైటింగ్, తెలంగాణ ట్రెడిషనల్ ఆర్ట్స్, వంటివి సమ్మర్ క్యాంపులో పాఠశాలల్లో నేర్పడం జరుగుతుందని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో మండల్ నోడల్ ఆఫీసర్ అరుణ్‌కుమార్, సీఆర్పీ నర్సిములు, శ్రీనివాస్, గోపాల్, నర్సిరెడ్డి, ప్రశాంత్, మోత్కుపల్లి కారోబార్, అశోక్, తదితరులు పాల్గొన్నారు

## శుభాకాంక్షలు తెలిపిన మంత్రి శ్రీధర్ బాబు



అశోక్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న మంత్రి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మే5 :** షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వ్యక్తిగత కార్యదర్శి లింగారెడ్డిగూడ అశోక్‌కు మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం మంత్రిని కలిసిన ఎమ్మెల్యే శంకర్ తనకు అన్ని విషయాల్లో చేదోడు వాదోడుగా ఉంటాడంటూ ఆయన కార్యదర్శి అశోక్ గురించి మంత్రికి వివరించగా ఆయన హ్యాపీ బర్త్ డే అశోక్ అంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వయంగామంత్రి తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయంతో అశోక్ సంతోషం వ్యక్తం చేశారు. తనను మంత్రికి పరిచయం చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## 12 నుంచి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల అవగాహన

**ఘట్‌కేసర్, మే 5, ప్రభాతవార్త:** ఈనెల 5 నుంచి జూన్ 13 వరకు రాష్ట్ర వ్యాప్తంగారైతుముగింట్లో శాస్త్రవేత్తలు-అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఘట్‌కేసర్ మండల వ్యవసాయాధికారి ఎం.ఎ.బాసిత్ తెలిపారు. హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం-వ్యవసాయశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈకార్యక్రమం చేపట్టారని తెలిపారు. ఘట్‌కేసర్ మండలంలో ఈనెల 12 నుంచి జూన్ 16 వరకు శాస్త్రవేత్తలు/అధికారులు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఆరు అంశాలపై శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడండి, రసీదులను భద్రపరచండి, కష్టకాలంలో నష్ట పరిహారాన్ని పొందండి, సాగునీటిని ఆదా చేయండి, భావితరాలకు అందించండి. పంట మార్పిడి పాటించండి, సుస్థిర ఆదాయాన్ని పొందండి, చెట్లను పెంచండి, పర్యావరణాన్ని కాపాడండి అనే అంశాలపై శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు రైతులతో చర్చిస్తారని తెలిపారు. శాస్త్రవేత్తలు డాక్టర్ సి.నరేంద్రరెడ్డి, డాక్టర్ ఎం.శ్రీనివాసులు, వ్యవసాయ అధికారి ఎం.ఎ.బాసిత్ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు-రైతుల అవగాహన కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు.

## నల్లవల్లిలో 90వ రోజుకు చేరిన రిలే నిరహారదీక్షలు

**గుమ్మడిదల, మే 5 (ప్రభాతవార్త) :** గుమ్మడిదల మండలం ప్యారానగర్ డంపింగ్ యార్డు(ఎంఎసబ్ల్యూ)ను రద్దు చేయాలని నల్లవల్లి, ప్యారానగర్, గ్రామాలో రిలే నిరహారదీక్షలు సోమవారం రోజుకు 90వ రోజుకు చేరుకోవడం జరిగింది. నల్లవల్లి గ్రామాల్లో రైతు మహిళా జేఏసీ సభ్యులు దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా రైతు జేఏసీ నాయకులు మాట్లాడుతూ 90 రోజులుగా ఆందోళనలు, నిరసనలు. రిలే నిరహారదీక్షలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం సరైనది కాదన్నారు.వెంటనే డంపింగ్ యార్డుకు ఇచ్చిన అనుమతులు చట్ట ప్రకారం చెల్లవని తేల్చిచెప్పారు.ఇక్కడి గ్రామాల ప్రజలు యోగక్షేమాలను చూసి రాష్ట్ర ప్రభుత్వం డంపింగ్ యార్డు అనుమతులు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

సీఎం రేవంత్ సర్కారు స్పందించకుంటే ఉమ్మిడి మెదక్ జిల్లా వ్యాప్తంగా అందోళనలు ఉధ్ధతంచేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రత్నం, జీల భాగ్యమ్మ, శాంతమ్మ, గంగమ్మ, గౌరమ్మ, వీరయ్య, శంకరయ్య, రైతు జేఏసీ అధ్యక్షులు ఆంజనేయులు. మొన్న మల్లేశం. పట్నం పోచమ్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తానీయులను పంపించేయండి: కావలి ఐలేష్

**గుమ్మడిదల, మే 5(ప్రభాతవార్త):** జమ్మూకాశ్మీర్‌లో జరిగిన మారణ కాండకు నిరసనగా గుమ్మడిదల మండలంలో పాకిస్తాన్ దేశస్తులు ఎవరైనా ఉంటే వెంటనే గుర్తించి వారి దేశానికి పంపేయాలని కోరుతూ సోమవారం బిజెపి మండల అధ్యక్షుడు కావాలి ఐలేష్ ఆధ్వర్యంలో వివిధ అధికారులకు మెమోరాండం అందించారు. మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఎవరైనా పాకిస్తాన్ దేశానికి సంబంధించిన వ్యక్తులు నివాసం ఉంటే తక్షణమే పంపివేయాలని కోరుతూ గుమ్మడిదల పోలీస్‌స్టేషన్, తహసీల్దార్, మున్సిపల్ కార్యాలయం, మండల విద్యాధికారి కార్యాలయంలో మెమోరాండం అందించారు.

ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా కార్యదర్శి చిన్నంశెట్టి ఉదయ్ కుమార్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, నాయకులు బిచ్చ గారి రాంరెడ్డి, కానుకుంట ముత్యాలగౌడ్, బూత్ అధ్యక్షుడు కొత్తపల్లి మధు గౌడ్, సోముల సత్యనారాయణ, దోమదుగు వెంకటరామిరెడ్డి, తుజల్పుర్ రాజు, దోమదుగు సంజీవ,గంగాగౌడ్, బోస్‌నాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సుదర్శన హవనం



సుదర్శన హవనం నిర్వహిస్తున్న దృశ్యం

**ఘట్‌కేసర్, మే 5, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లో శ్రీసుదర్శనహవనం ఘనంగా నిర్వహించారు. ఎదులాబాద్‌లోని శ్రీగోదాసమేత మన్నార్ రంగనాయకస్వామి దేవాలయంలో సుదర్శన హవనం వేదపండితుల మంత్రోచ్ఛారణాల మధ్య నిర్వహించారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు ఆలయంలో గత పది సంవత్సరాలుగా ప్రతినెల మొదటి ఆదివారం సుదర్శన హవనం జరిపిస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా అలంకరించిన హోమ స్థలిలో వేదపండితుల మంత్రోచ్ఛారణాల మధ్య హవనం వైభవంగా జరిగింది. ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రతినెల ఇక్కడ సుదర్శనహవనం నిర్వహిస్తున్నామని ధర్మకర్తలు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి హోమాన్ని తిలకించి ఆలయంలో స్వామి, అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

## గ్రామాభివృద్ధిలో అందరు భాగస్వాములవ్వండి

-కాంగ్రెస్ నాయకుడు రవీందర్



వీధి లైట్లను అందజేస్తున్న కాంగ్రెస్ నాయకుడు రవీందర్‌రెడ్డి

**షాద్‌నగర్, మే 5, ప్రభాతవార్త:**
గ్రామాభివృద్ధిలో అందరు భాగస్వాములవ్వాలని కాంగ్రెస్ మండల యువ నాయకుడు రవీందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని చిల్కమర్రి గ్రామాభివృద్ధిలో భాగంగా తన సొంత ఖర్చుతో ఇరవై వీధిదీపాలను గ్రామపంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మికి అందజేశారు. ఈసందర్భంగా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో నిధులులేక కార్యదర్శులు ఎన్నో అవస్థలు పడుతున్నారని, గ్రామ సమస్యలే తన సమస్యలుగా భావిస్తానని, గ్రామాభివృద్ధికి మరింత కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు లోనుకాకుండా గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో రాంచంద్రారెడ్డి, అమరేందర్‌రెడ్డి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కేశవులు, మాజీ వార్డు సభ్యుడు నరేష్, బుచ్చిరెడ్డి, సాయిరెడ్డి, సంజీవరెడ్డి, నర్సింహ్మారెడ్డి, కరుణాకర్, అంతారం బాలయ్య, ఆంజనేయులు, కన్న, భీమోజీ, యాదయ్య, చెన్నయ్య, పాల్గొన్నారు.

## టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉండుకోవాలి

**సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి**

**కోహెడ, మే 5, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బస్వాపూర్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గన్ని బ్యాగులు, తేమ శాతం కొలిచే యంత్రాలు, వేయింగ్ మెషిన్స్, పాడి క్లీనర్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వేసవి కాలం దృష్ట్యా తాగునీరు, అకాల వర్షాలవల్ల ధాన్యం తడవకుండా టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. తేమశాతం చెక్ చేసి తేమశాతం రాగానే వెంటనే లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రిజిస్టర్‌ను తనిఖీ చేసి రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సివిల్ సప్లై డిఎం ప్రవీణ్, సెంటర్ ఇన్‌చార్జి తదితరులు ఉన్నారు.

## హత్నూర పోలీసుస్టేషన్‌ను ఎస్పీ ఆకస్మిక తనిఖీ

**హత్నూర, మే 5 ప్రభాతవార్త :** హత్నూర పోలీసుస్టేషన్‌ను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సోమవారం. ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ల పరిసరాలు, బ్యారక్స్ పరిశుభ్రతను పరిశీలించారు. అనంతరం స్టేషన్ రికార్డును తనిఖీచేస్తూ. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు. ప్రతి వర్టికల్‌కు ఒక అధికారిని నియమించి, రికార్డ్స్ ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని యస్‌హెచ్‌ఓకు సూచనలు చేశారు. ప్రతి కేసులో ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, సిబ్బంది అధికారులు స్టేషన్‌కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలని, 24-7 అందుబాటులో ఉంటూ శాంతి భద్ర తల పరిరక్షణలో కృషిచేయాలన్నారు. హిస్టరీ షీటర్స్, సస్పెక్ట్స్, పాత నేరస్తులపై నిఘా ఉంచాలని, నైట్‌బీట్, పెట్రోల్లింగ్ అధికారులు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలన్నారు. సిబ్బంది వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా సీట్, హెల్మెట్ ధరించాలని సూచించారు. ఎస్పీ వెంట ఎస్ఐ సుభాష్ ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు సవాలక్ష ఆంక్షలు ఎందుకు ?

**గజ్వేల్, మే 5 (ప్రభాతవార్త):**
ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునే పేదవారికి రూ.5 లక్షలు ఇస్తామని వాగ్దానాలు చేసి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి ఉత్తర ప్రగల్భాలు పలికి ఇప్పుడు 60 గజాలలోపే కట్టు కోవాలని ఆంక్షలు పెట్టి మోసం చేస్తున్నారని బిఆర్ ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక విలేకరుల తో మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కేవ లం కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని మంత్రి పొంగులేటి చెప్పడం సిగ్గుచేటన్నారు. ఎంపిక చేసిన ఇండ్లు కేవలం కాంగ్రెస్ పార్టీ తాబేదార్లకు మాత్రమేనా పేద ప్రజలకు కాదాఅని ప్రశ్నించారు. గ్రామాలలోఉన్న నిజమైన అర్హులకు కాకుండా కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్త లకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తే చూస్తూ ఊరుకోమని, ప్రజలతో కలిసి కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెబుతామని హెచ్చరించారు. అకాలవర్షాలతో వడ్లు నీళ్లలో కొట్టుకు పోయినా రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదని, కనీసం రైతులు పడించిన పంటలను కొనుగోలుచేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. రాష్ట్రంలో స్థానికసంస్థల ఎన్నికలను త్వరగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## బిహెచ్ఈఎల్ ఫ్లైఓవర్ జాతికి అంకితం

**రామచంద్రాపురం, మే 5, ప్రభాతవార్త:**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గ పరిధి లోని రామచంద్రాపురం పట్టణ పరిధిలోని లింగం పల్లి చౌరస్తాలో నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్‌ను కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గట్కారి సోమవారం ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఫ్లైఓవర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజ రైన కేంద్రమంత్రి నితిన్ గట్కారి, సిఎస్ రామకృష్ణా రావులను రాష్ట్ర మంత్రులు సి.దామోదర్, కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి, కొండా సురేఖ, బిజెపి రాష్ట్ర అధ్య క్షుడు కిషన్‌రెడ్డి, మెదక్ ఎంపి రఘునందన్‌రావు, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఇక్రిసాట్‌లో ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో జహీ రాబాద్, చేవెళ్ల ఎంపిలు సురేష్‌కుమార్ శెట్కార్, కొండ విశ్వేశ్వరరెడ్డి, పటాన్‌చెరు, శేరిలింగంపల్లి ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్‌రెడ్డి, అరికెపూడి గాంధీ, ఎమ్మెల్సీ సి.అంజిరెడ్డి, సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు సి.గోదావరిఅంజిరెడ్డి, అధికా రులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# గ్రామీణకళలకు ప్రాణంపోసిన వాయిస్ ఆఫ్ జర్నీ

-వర్తమాన గాయకులకు చక్కని వేడుక, అద్భుత కార్యక్రమానికి రాజధాని వేదిక
-అతిథులుగా నటుడు టార్జాన్, సెన్సార్ బోర్డు సభ్యుడు మహేందర్‌రెడ్డి



కార్యక్రమానికి హాజరైన గాయనీగాయకులు, నిర్వాహకులు, అతిథులు

**షాద్‌నగర్, మే 5, ప్రభాతవార్త:**
ఎలివేట్స్ అన్ లిమిటెడ్ ఎంటర్‌టైన్‌మెంట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వాయిస్ ఆఫ్ జర్నీ షాద్‌నగర్ టు హైదరాబాద్ కార్యక్రమంలో కళాకారులు తమప్రతిభను నిరూపించుకున్నారు. వాయిస్ ఆఫ్ జర్నీ షాద్‌నగర్ టు హైదరాబాద్ పేరిట వర్తమాన గాయనీగాయకులను ప్రోత్సహించే ఉద్దేశంతో హైదరాబాద్‌కు చెందిన ఎంఎస్ఎన్ రావు, బాంధవీ దంపతులు స్థానిక కళాకారుడు, అధ్యాపకుడు హరీష్‌శర్మల ఆధ్వర్యంలో రాజధాని వేదికగా హాయత్‌నగర్‌లోని ట్రిపుల్ ఏ ఆడిటోరియంలో సంగీత కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుండి తరలివచ్చిన 30 మంది సంగీతకళాకారులు ఈకార్యక్రమంలో పాలు పంచుకున్నారు. తమప్రతిభతో పేరుగాంచిన కళాకారులతోపాటు గ్రామీణ ప్రాంతాలకు చెందిన వర్తమాన కళాకారులకు అవకాశం కల్పిస్తూ ఈకార్యక్రమాన్ని నిర్వహించగా, గాయనీగాయకులు తమ ప్రతిభను చాటారు.

**కళలకు వెలుగే లక్ష్యం..**
కళలకు చక్కని వెలుగును తీసుకురావాలన్న లక్ష్యంతోనే ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు నిర్వాహకులు ఎమ్మెస్ఎన్ రావు, బాంధవి దంపతులు తెలిపారు. అదేవిధంగా ప్రపంచంలో ఉన్న విభిన్నమైనకళలలోపాటు ప్రముఖమైనదని, కవులు, సంగీతకళాకారులు, గాయకులకృషితోనే ఇది వెలుగులోకి వస్తుందని, అలాంటి గొప్పతనం ప్రపంచానికి తెలియాలన్నదే తమ లక్ష్యమని మరో నిర్వాహకుడు హరీష్‌శర్మ తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు ఆద్యంతం జనరంజకంగా ఉంటాయని, చూపరులను ఆకట్టుకుంటాయని, వర్తమాన కళాకారులు ఏమాత్రం తగ్గకుండా తమ సత్తాను చాటారని సినీ నటుడు టార్జాన్ అన్నారు. భారతీయకళలు ఎంతో గొప్పవని, ఆయారంగాల్లో నిపుణులైన కళాకారులు ఇలాంటి కార్యక్రమాల ద్వారా తరచూ తమ సత్తా చాటుతూనే ఉంటారని సెన్సార్ బోర్డు సభ్యుడు చెంది మహేందర్‌రెడ్డి అన్నారు. అదేవిధంగా షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు ఎం.డి.ఖాజాపాషా (కెపి) మాట్లాడుతూ చిన్నతనతనంనుంచి కళలంటే తనకు ఎంతో ఇష్టమని, ఇలాంటి కార్యక్రమాలు ఎక్కడ నిర్వహించినా వారికి తనవంతుసహకారాన్ని అందజేసేందుకు సిద్ధంగా ఉంటానని అన్నారు. ఎన్నో అద్భుతమైన గీతాలను ఆలపించిన వర్తమాన కళాకారులు మంచి భవిష్యత్తులను అందుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

## శాస్త్రసవేత్తల సూచనలు రైతులు పాటించాలి

-మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్‌రెడ్డి
-ప్రతాప సింగారంలో రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం ప్రారంభం



కార్యక్రమ ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, మే 5, ప్రభాతవార్త:**
వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలు రైతులుపాటిస్తే ఖర్చు తగ్గి అధిక ఆదాయం పొందవచ్చని మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ప్రతాపసింగారంలో సోమవారం రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఆధునాతన వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని అన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులవద్దకే వచ్చి సలహాలు, సూచనలు ఇస్తున్నారని కాబట్టి వారి సలహాలుపొంది ఖర్చులు తగ్గించుకొని అధిక ఆదాయం పొందాలని అన్నారు. ఈసందర్భంగా వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ సి.నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ వరిపైరులో కాండం తొలుచు పురుగును శాస్త్రీయ పద్ధతుల్లో తొలగించాలని అన్నారు. పురుగుమందు అవశేషాలులేని పంటలను ఉత్పత్తి చేయాలని అన్నారు. నాణ్యమైన విత్తనాలు వాడితే అధికదిగుబడి పొందవచ్చని అన్నారు. ఇంకా ఈకార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త జె.సురేశ్, మండల వ్యవసాయ అధికారి ఎండి.బాసీత్, డిసిఎంఎస్ మేనేజర్ వెంకట్రాంరెడ్డి, ఏఈవో జె.మంజుల, జెఈవో మహీపాల్‌రెడ్డి, రైతులు సుభాశ్‌రెడ్డి, అంజయ్య, మారమ్మ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## బాలికల విద్యతోనే సమాజంలో మార్పు

**మంత్రి దామోదర రాజనర్సింహ**

**సంగారెడ్డి మున్సిపాలిటీ మే 5 ప్రభాతవార్త :** బాలికలు విద్యావంతు లైతేనే సమాజంలో మార్పు వస్తుందని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో సిఎస్ఆర్ నిధుల ద్వారా ప్రభుత్వ నర్సింగ్ కళాశాల జోగిపేట్ అందోల్‌కు నూతన బస్సును జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరుతో జండా ఊపి మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. బస్సులో విద్యార్థులతో మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, కలిసి ప్రయాణించారు. ఈ సందర్భంగా మంత్రి రాజనర్సింహ మాట్లాడుతూ సమాజంలో మార్పు రావాలంటే, సమాజం ఉన్నతంగా తీర్చిదిద్దాలంటే, సమాజంలో ఉన్న అనేక రుగ్మతలను రూపుమాపాలంటే బాలికలు అత్యంత విద్యావంతులై ఉండా లన్నారు. నూతన బస్సును ప్రారంభించినందుకు విద్యార్థులు దామోదర్ రాజనర్సింహకు ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్, తోషిబా కంపెని ప్రతినిధులు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

**సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**సంగారెడ్డి మున్సిపాలిటీ మే 5 ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులకు సూచించారు సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి 55 దరఖాస్తులు తమ సమస్యలు పరిష్కారం కోసం అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ప్రతి అర్జీ పై తక్షణ చర్యలు తీసుకొని సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు అలాగే ప్రజల ప్రధాన సమస్యలు పూర్తి దృష్టిపెట్టి పరిష్కారాల ప్రక్రియను వేగవంతం చేయాలని సూచిం చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిఆర్ఓ పద్మజ రాణి ఆర్డిఓ రవీందర్‌రెడ్డి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి దోహదపడుతుందని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. కలెక్టరేట్‌లో సోమవా రం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తు లను జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్‌తో కలిసి స్వీకరించి మాట్లా డారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ప్రజావాణి దరఖాస్తులను పరిష్క రించడంలో అధికారులు నిర్లక్ష్యం చేయొద్దన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, డిఆర్‌డిఎపిడి జయదేవ్ ఆర్య, వివిధశాఖల జిల్లా అధికా రులు పాల్గొన్నారు.

## బోర్పట్లలో కల్తీకల్లు విక్రయాలపై చర్యలు తీసుకోవాలి

**హత్నూర, మే 5 ప్రభాతవార్త :** హత్నూర మండలం బోర్పట్ల గ్రామంలో జరుగుతున్న కల్తీకల్లు విక్రయాలు అక్రమ రవాణాపై చర్య తీసుకోవాలంటూ సోమవారం హైదరాబాద్, నాంపల్లిలోని ఎక్సైజ్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు మాజీ ఉపసర్పంచ్ విట్టర్ తెలిపారు. నిబంధనల ప్రకారం కల్లును గ్రామంలోనే తయారు చేయాల్సి ఉండగా పటాన్చెరు పాటీ ఘనాపురం నుంచి అక్రమ పద్ధతిలో రవాణా చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇదే విషయాన్ని జోగిపేట ఎక్సైజ్ సీఐ కి ఫిర్యాదు చేసినా, పట్టించుకోకుండా వారికే వత్తాసు పలుకుతున్నాడని ఆయన ఆరోపించారు.

## ప్రజావాణి అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి

**మెదక్ అర్బన్, మే 5, ప్రభాతవార్త:** సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో డిఆర్ఓ భుజంగరావు, డిఆర్‌డిఓ శ్రీనివాసరావుతో కలిసి అదనపు కలెక్టర్ అర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారు లను ఆదేశించారు. ఈ సందర్భంగా 56 అర్జీలను అదనపు కలెక్టర్ స్వీక రించారు. ధరణి 19, పింఛన్లు 3, ఇందిరమ్మ ఇళ్లు 10, ఇతర సమ స్యలు 24 మొత్తం 56 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ప్రజా వాణిలో ఫిర్యాదుదారుల నుంచి వచ్చిన వివిధ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు

-కార్యక్రమం విజయవంతం చేయాలి
-మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, పాల్గొన్న జిల్లా సంబంధిత అధికారులు



కార్యక్రమంలో మాట్లాడుతున్న మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, పాల్గొన్న డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, వ్యవసాయాధికారి రమేశ్, శాస్త్రవేత్తలు

**శామీర్‌పేట, మే 5, ప్రభాతవార్త:**
రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, శాస్త్రవేత్తలు అందించిన సూచనలను, సలహాలను పాటించాలని మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డిలు సూచించారు. సోమవారం శామీర్ పేట మండలంలోని అలియాబాద్ చౌరస్తా సమీపంలో ఉన్న మండల రైతు వేదికలో రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్. డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్. మధుకర్‌రెడ్డిలు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులశ్రేయస్సు కోసం రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు కార్యక్రమాన్నినిర్వహిస్తుందని రైతులు వినియోగించుకోవాలన్నారు. దీనిలో వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు పలు సూచనలు చేశారు. తక్కువ యూరియా వాడాలని, సాగుకు ఖర్చును తగ్గించాలన్నారు. రైతులు విత్తనాలు, మందులకు సంబంధించి కొనుగోలు చేసినవాటికి రశీదులు జాగ్రత్తగా భద్రపర్చాలన్నారు. జిల్లా వ్యవ సాయ అధికారి చంద్రకళ పాల్గొని రైతులకు పంటల సాగు విధానాలపై పలు సూచనలు తెలియజేయటానికి రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా హార్టికల్చర్ అధికారి శ్రీధర్ ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వివరాలను తెలియజేశారు. అదేవిధంగా శామీర్‌పేట మండలంలోని బొమ్మరాసిపేట్ గ్రామంలోనూ రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు కార్యక్రమాన్నినిర్వహించి శాస్త్రవేత్తలు రైతులకు అవగాహనకల్పించారు. కార్య క్రమంలో మండల రైతువేదిక వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎఎంసి డైరెక్టర్ తుంకి బిక్షపతి, మండలవ్యవసాయాధికారి రమేశ్, ఎఇఓ రవియాదవ్, రైతునాయకులు కె.కృష్ణారెడ్డి, ఎం.సంజీవరెడ్డి, తుంకి రమేశ్, బాలేశ్, జగన్‌మోహన్‌రెడ్డి, గడ్డం రమేశ్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## పాత పోలీస్ వాహనాల విడిభాగాల వేలంపాట

**మెదక్ అర్బన్, మే 5, ప్రభాత వార్త:** సోమవారం జిల్లా ఎస్పి డి. ఉదయ్‌కుమార్‌రెడ్డి ఐపిఎస్ ఆదేశాలమేరకు జిల్లా అదనపు ఎస్పి ఎస్. మహేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోలీస్ వాహనాలకి ఉపయోగించిన విడిభాగముల, టైర్స్, బ్యాటరీల వేలం పాటలో, 21 మంది వివిధ జిల్లా లకు చెందిన వారు పాల్గొన్నారు. టైర్ల రూ. 56,000, బ్యాటరీలు రూ. 1,49,000, వాహనాలవిడిభాగాలు 18,000 రూపాయలకు అబ్దుల్ ఖలీల్ కామారెడ్డి జిల్లాకు చెందిన వ్యక్తి సొంతం చేసుకున్నాడు. ఈ వేలం పాటలో ఏ.ఆర్ డి.ఎస్.పి. రంగా నాయక్, టౌన్ ఇన్స్పెక్టర్. నాగరాజు, ఆర్.ఐ. శైలేందర్, ఆర్.ఎస్.ఐ. లు నరేష్, మహిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షానికి పంట నష్టపోయిన రైతులు

**వివరాలు వ్యవసాయాధికారులకు తెలపాలి : ఆర్డీవో**

**దుబ్బాక, (అక్బర్‌పేట భూంపల్లి), మే 5, ప్రభాతవార్త:** సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని ఆదివారం కురిసిన వర్షంతో పాటు అక్కడక్కడ రాళ్లు పడడంతో జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆదేశాల మేరకు మండల పరిధిలోని రుద్రారం, వీరారెడ్డిపల్లి గ్రామాల్లో మామిడి తోటలు, ఐకేపీ కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని జిల్లా డీఆర్‌డీఏ పీడీ జేయదేవ్ ఆర్యతో కలసి సిద్దిపేట జిల్లా రెవెన్యూ అధికారి సదానందం సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ సదానందం మాటాడుతూ అకాలంగా కురిసిన వర్షంతోపాటు రాళ్ల పడడంతో మామిడి, వరికి తీవ్ర నష్టం జరిగిం దని, అలాగే ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవడం జరిగిందన్నారు. సిద్దిపేట రెవెన్యూ డివిజన్‌లో అకాల వర్షంతో పాటుగా రాళ్ల వర్షంతో నష్ట పోయిన రైతులు తమ వివరాలు తమతమ గ్రామాల్లో గ్రామీణ వ్యవసాయాధికారులకు అందించాలని, నివేదికను జిల్లా కలెక్టర్‌కి పంపడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ మల్లికార్జున్‌రెడ్డి, ఏపీయం డాకయ్య, మండల వ్యసాయాధికారి సత్యన్వేష్, ఐకేపీ సిబ్బంది శోభ, బిజెపి జిల్లా నాయకులు బిక్షపతి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారం నూతన తహసీల్దార్‌గా శ్రీనివాస్‌చారి

**కొల్చారం, మే 5, ప్రభాతవార్త:**
కొల్చారం నూతన తహసీల్దార్ గా శ్రీనివాస్ చారి సోమవారం తాసిల్దార్ కార్యాలయంలోని తహసిల్దార్ చాంబర్లో బాధ్యతలు స్వీకరించారు. మెదక్ కలెక్టరేట్ లోఎలక్షన్ విభాగంలో తహసీల్దార్ గా విధులు నిర్వహించి శ్రీనివాస్ చారి కొల్చారం కు బదిలీ పై వచ్చారు. అనంతరం కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. గతంలో ఇక్కడ తహసీల్దార్ పని చేసిన గఫార్ మియా మెదక్ కలక్టరేట్ ఎలక్షన్ విభాగానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీనివాస్ చారి మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి భూ సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానని తహసిల్దార్ శ్రీనివాస్ చారి అన్నారు.

## రైతులందరికీ గుర్తింపు కార్డు : ఎడిఏ

**గజ్వేల్ టౌన్, మే 5 (ప్రభాతవార్త):** కంద్ర ప్రభుత్వం రైతులకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య(యూనిక్ ఐడి) ఆధార్ కార్డు తరహాలో రైతులకు అందిస్తున్నట్లు గజ్వేల్ సహాయ వ్యవసాయ సంచాలకులు బాబునాయక్ వెల్లడించారు. సోమవారం గజ్వేల్‌లో వారు విలేకరులతో మాట్లాడుతూ వ్యవసాయ భూమి కలిగిన రైతులు పిఎం కిసాన్ సమ్మాన్ నిధి వివిధ పథకాలు రాయితీలు పొందాలంటే ఈ 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని సూచించారు. రైతుభరోసా, రుణమాఫీ తదితర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ ఐడికి ఎలాంటి సంబంధం లేదని, రైతు విశిష్ట సంఖ్య ఫార్మాట్ ఐడి పొందుటకు రైతు యొక్క ఆధార్ పాస్ పుస్తకం, ఆధార్ లింకు కలిగిన మొబైల్ నెంబర్ తీసుకొని వ్యవసాయ విస్తరణాధికారిని సంప్రదించాలని లేదా సమీప మీసేవ కేంద్రాల్లో ఫార్మర్ ఐడికి నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

## ఎంత ఎత్తుకు ఎదిగినా జన్మనిచ్చిన ఊరును మర్చిపోవద్దు

-తండా యువకుల వినూత్న కార్యక్రమానికి శ్రీకారం



తండా పెద్దలను సన్మానించిన యువకులు

**తాండూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:**
ఎంత ఎత్తుకు ఎదిగినా జన్మనిచ్చిన ఊరును మరిచిపోవద్దని తండా యువకులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పుట్టి, పెరిగిన తర్వాత ఉద్యోగ అవకాశాల కోసం ప్రయత్నంచేసి, సక్సెస్ అయిన తరువాత ఎక్కడో స్థిరనివాసం ఏర్పర్చుకుని, స్వగ్రామాలకు దూరం కావడం సహజం. కాని బషీరాబాద్ మండలం నవల్గా భోజ్యానాయక్ తండాయువకులు ఆదివారం ఒసమ్మేళనం ఏర్పాటుచేసి అందరినీ సొంత ఊరికి రప్పించి ఘనంగా సత్కరించారు. హైదరాబాద్, ముంబై, పూణే, షోలాపూర్, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్ తదితర దూర ప్రాంతాల్లో ఉద్యోగంచేస్తూ స్థిరపడిన గిరిజన ఉద్యోగులు సొంతతండాలో సందడిచేశారు. చిన్ననాటిజ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ముంబైలోని ప్రముఖ బాబా ఆటామిక్ ఎనర్జీలో జాబ్‌చేస్తున్న ఉద్యోగి, అదే నగరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారంలో స్థిరపడిన తండావాసులను ఆహ్వానించారు. హైదరాబాద్‌లో వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారు కూడా కార్యక్రమానికి విచ్చేశారు. గ్రూప్-1 అధికారిగా, టీచర్స్, పోలీసులుగా తమ తండావాసులు ఎదిగారని తండాయువకులు కొనియాడారు. ఈసందర్భంగా 60ఏళ్ల పెళ్లిరోజులు జరుపుకొన్న పెద్దలకు షష్ఠిపూర్తి నిర్వహించడం విశేషం. పరిచయ కార్యక్రమం కూడా జరిపారు. అనంతరం సామూహిక భోజనాలుచేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివరామ్, తండాపెద్దలు శంకర్ భావోజీ, మోహన్, గోపాల్, మన్యా, రాజు, బిక్కుసింగ్, సోనిబాయి, చందర్, రవీందర్, బాణ్య గోపాల్, గోపాల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

**అకాల వర్షంతో పంటలు, మామిడి తోటలు**

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**

**నంగునూర్, మే 5, ప్రభాతవార్త:** సిద్దిపేట నియోజకవర్గంలో 1,800 ఎకరాలలో మామిడి తోటలకు నష్టం జరిగిందని..వ్యవసాయ, హార్టికల్చర్, రెవెన్యూ శాఖల అధికారులు ఎన్యుమరేషన్ చేసి తక్షణమే సహాయం అందించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. మండల పరిధిలోని దర్గాపల్లిలో అకాల వర్షాలతో నష్టపోయిన మామిడి తోటలను సోమవారం పరిశీలించారు. ఈసందర్భంగా పంట చేతికి వచ్చే సమయానికి గాలివాన వల్ల తీవ్ర నష్టం జరిగిందని..మామిడి తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులు హరీష్‌రావు ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం హరీష్‌రావు మాట్లాడుతూ రైతులు ఇప్పటికే పంటలు నష్టపోయి తీవ్ర ఆందోళనలో ఉన్నారని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. రైతులకు వెంటనే ఇన్‌పుట్ సబ్సీడి అందించాలన్నారు. అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి మద్దతు ధరను అందించాలన్నారు. ఆయన వెంట పార్టీ శ్రేణులు మాణిక్యరెడ్డి, సోమిరెడ్డి, సారయ్య తదితరులు ఉన్నారు.

## ఈటలకు ఆహ్వాన పత్రిక అందజేత

**మర్కుక్, మే 5 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వరదరాజ్‌పూర్‌లో గల వరదరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని సోమవారం మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్‌కు బిజెపి మర్కుక్ మండల పార్టీ అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన జరిగే విగ్రహ పునఃప్రతిష్ట మహోత్సవానికి హాజరుకావాలని కోరగా పాల్గొంటానని ఈటల రాజేందర్ తెలిపి నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొడారి నరేష్, అంతని సురేష్, వల్లపు సత్యనారాయణ, మీసాల జాను, కొండల్ పాల్గొన్నారు.

## వరదరాజస్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

**మర్కుక్, మే 5 (ప్రభాతవార్త):**
మండల పరిధిలోని వరదరాజ్‌పూర్ గ్రామంలో గల వరదరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావులకు సోమవారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ ప్రవీణ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బాలరాజు, నవీన్‌లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు హాజరవుతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ప్రవీణ్‌యాదవ్ ఉన్నారు.

## పిల్లల్ని చంపి తండ్రి ఆత్మహత్య

**కొండాపూర్, మే 5, ప్రభాతవార్త:** ఇద్దరు పిల్లల్ని చంపి తర్వాత తండ్రి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ దారుణ ఘటన మల్కాపూర్ శ్రీనగర్‌కాలనీలో వెలుగులోకి వచ్చింది. సిఐ వెంకటేష్ కథనం ప్రకారం... మల్కాపూర్ శ్రీనగర్‌కాలనీలో నివాసముంటున్న బాయికాడి సుభాష్(45) ఆత్మకూరు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్నాడు. మృతుడికి భార్య మంజుల(35), కొడుకు మరియన్ (13), కూతురు ఆరాధ్య(9) ఉన్నారు. అయితే భార్య గొడవల కారణంగా ఇంటి నుంచి వెళ్లిపోయింది. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన సుభాష్ ఇద్దరు పిల్లల్ని కొట్టి చంపినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత తాను ఇంట్లో ఫ్యాన్‌కి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన నాలుగు రోజులు క్రితం జరగగా సోమవారం ఉదయం స్థానికుల సమాచారంతో వెలుగులోకి వచ్చింది. అయితే కన్నతండ్రి ఇంత దారుణానికి ఒడిగట్టాల్సిన అవసరం ఏమై ఉంటుంది అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. పోస్టుమార్టం అనంతరం దర్యాప్తులో మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## సాగుపై అన్నదాతలకు అవగాహన

**ములుగు, మే 5 ప్రభాతవార్త:** సోమవారం ములుగు మండలంలోని చిన్నతిమ్మాపూర్, కొక్కొండ, ములుగు గ్రామాల్లో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలకు చెందిన శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రైతులు వ్యవసాయం సాగు చేయడంలో తీసుకోవాల్సిన మెలకువల గురించి వివరించారు. అలాగే రైతులసందేహాలను నివృత్తిచేశారు. కార్యక్రమంలో వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ బాగనోళ్ల విజయమోహన్, జిల్లా వ్యవసాయాధికారి రాధిక, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అనిల్ కుమార్, మండలవ్యవసాయాధికారి ప్రగతి, శాస్త్రవేత్తలు ఎం.వెంకటేశ్వర్ రెడ్డి, వాణిశ్రీ, మధుబాబు, పల్లవి, లతీఫ్‌పాషా రైతులు పాల్గొన్నారు.

## రేణుకా ఎల్లమ్మ దేవాలయ వార్షికోత్సవం

**పాపన్నపేట, మే 5, ప్రభాతవార్త:** ఎల్లాపూర్ గ్రామంలోని రేణుకా ఎల్లమ్మ దేవాలయ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు అమ్మన్నగారి కృష్ణ ఆధ్వర్యంలో హోమం ,నాగ దేవతా ప్రతిష్ఠ కొనసాగింది. సోమవారం ఉదయం గణపతి పూజ, స్వస్తివాచనము, పంచగవ్యప్రాసనము, రక్షబంధనము, అఖండదీపస్థాపన, మంటపపూజ, అభిషేకము, హోమము, నాగదేవత స్థిర ప్రతిష్ఠ, మంగళ హారతి, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు.

**మంగళవారం అమ్మవారి కళ్యాణోత్సవం, ఒడి బియ్యం..**
సాయంత్రం గ్రామ గౌడ కులస్తులచే అమ్మవారికి బోనాలు సమర్పణ ఉంటుందని గౌడసంఘం నిర్వాహకులు తెలిపారు. రెండురోజుల పాటు సాయంత్రం మిద్దె రామా గౌడ్ కళా బృందం చే ఒగ్గు కథ చెప్పించడం జరుగుతుందని అన్నారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి ఎల్లమ్మ దేవి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరారు.